# చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

ఆదివారం
హైదరాబాద్
23.03.2025

సంపుటి : 15 సంచిక: 194
పేజీలు: 8 వెల: రూ.5

@ChattamTV




## బెంగళూరుదే బోణీ

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 18వ సీజన్‌లో డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగిన కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్)కు తొలి మ్యాచ్‌లోనే రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) ఝలక్ ఇచ్చింది. పరుగులు వరద పారిన ఈడెన్ గార్డెన్స్‌లో బెంగళూరు.. కోల్‌కతాను 7 వికెట్ల తేడాతో మట్టికరిపించి సీజన్‌ను ఘనంగా ఆరంభించింది. రన్‌మిషీన్ విరాట్ కోహ్లీ (36 బంతుల్లో 59 నాటౌట్, 4 ఫోర్లు, 3 సిక్సర్లు), విధ్వంసకర ఓపెనర్ ఫిల్ సాల్ట్ (31 బంతుల్లో 56, 9 ఫోర్లు, 2 సిక్సర్లు), కెప్టెన్ రజత్ పాటిదార్ (34) వీరవిహారం చేయడంతో కేకేఆర్ నిర్దేశించిన 175 పరుగుల లక్ష్యాన్ని ఆర్‌సీబీ మరో 22 బంతులు మిగిలుండగానే దంచేసింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన కోల్‌కతాను సారథి అజింక్యా రహానే (56), నరైన్ (44) ఆదుకున్నా మిడిలార్డర్ వైఫల్యంతో ఆ జట్టు 174/8 వద్దే ఆగిపోయింది. కృనాల్ (3/29), హెజిల్‌వుడ్ (2/22) ప్రత్యర్థిని కట్టడిచేశారు. కృనాల్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది

# అవన్నీ అపోహలే

- దీలిమిటేషన్‌కు విధి విధానాలు ఇంకా ఖరారే కాలె
- ఎలాంటి నిర్ణయం తీసుకోకముందే కొందరి హడావుడి
- స్టాలిన్‌కు దురద పుడితే రేవంత్, కేటీఆర్ అక్కడికెళ్లి గోకుతున్నరు
- స్వార్థ రాజకీయాల కోసం కేంద్రం మీద బురద చల్లుతున్నారు
- కాంగ్రెస్, డీఎంకేపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెరిగింది.. అందుకే ఈ ప్లాన్లు
- దక్షిణ రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని సరికొత్త కుట్రలకు తెరలేపారు
- దక్షిణ భారతదేశానికి సంబంధించి వీళ్ల సర్టిఫికెట్ మాకు అవసరం లేదు
- ఫెయిర్ డిలిమిటేషన్ జేఏసీ భేటీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపాటు

**చట్టం , హైదరాబాద్:** డీలిమిటేషన్‌కు విధి విధానాలు ఇంకా ఖరారే కాలేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. కొందరు తీరు ఆలు లేదు.. చూలు లేదు.. అన్నట్లుగా ఉందంటూ చెన్నైలో జరిగిన డీలిమిటేషన్ సమావేశంపై ఆయన వ్యాఖ్యానించారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో రాజ్యసభ ఎంపీ డా.లక్ష్మణ్, స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్‌తో కలిసి పలు అభివృద్ధి పనులకు కేంద్రమంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. దక్షిణాదికి అన్యాయం అంటూ అపోహలు సృష్టిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే అపోహలు సృష్టిస్తున్నాయని దుయ్యబట్టారు. బీజేపీపై విషం కక్కడమే వారి అజెండా అని.. దక్షిణాదిపై మోదీకి ప్రత్యేకమైన ప్రేమ ఉంది. ఏ ఒక్క రాష్ట్రానికి అన్యాయం జరగదని కిషన్‌రెడ్డి అన్నారు. డీలిమిటేషన్‌పై విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. అన్ని ప్రాంతాలకు, అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్నా పార్టీ బీజేపీ. దక్షిణాది అభివృద్ధికి మోదీ ప్రభుత్వం కృషి చేస్తోంది. దక్షిణ భారతదేశానికి సంబంధించి వీళ్ల సర్టిఫికెట్ అవసరం లేదు' అంటూ కిషన్‌రెడ్డి మండిపడ్డారు. 'అన్ని ప్రాంతాలకు బీజేపీ సమన్యాయం చేస్తోంది. స్టాలిన్‌కు దురద పుడితే రేవంత్, కేటీఆర్ వెళ్లి గోకుతున్నారు. డీలిమిటేషన్‌పై ఎలాంటి నిర్ణయం తీసుకోకముందే లేని పోని హడావుడి చేస్తున్నారు. తమ స్వార్థ రాజకీయాల కోసం కేంద్రం మీద బురద చల్లుతున్నారు' అని కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు.



**రెచ్చగొట్టేందుకు..**

2014లో నరేంద్ర మోడీ నేతృత్వంలో బీజేపీ తొలిసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ పరిస్థితి రోజురోజుకు దిగజారుతోందని, వరుసగా మూడోసారి మోడీ అధికారంలోకి రావడమే కాదు, 15 రాష్ట్రాల్లో బీజేపీ సొంతంగా, మరో 6 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎన్డీఏ పక్షాలు అధికారంలో ఉన్నాయని కిషన్ రెడ్డి అన్నారు. 'బీజేపీ రోజురోజుకు విస్తరిస్తూ ఉంటే, కాంగ్రెస్ కుచించుకుపోతుంది. నేడు కేవలం 3 రాష్ట్రాల్లోనే అధికారానికి పరిమితమైంది. దీంతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో.. వివిధ ఎజెండాలతో సమాజంలో అస్థిరత సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని ఆయన తెలిపారు. 2016లో జేఎన్‌యూలో తుక్డే తుక్డే గ్యాంగ్ ను ముందుపెట్టి విభజన తీసుకొచ్చేందుకు ప్రయత్నించి విఫలమైంది. ఆ తర్వాత బీజేపీ రాజ్యాంగాన్ని మారుస్తుందంటూ, రిజర్వేషన్లు రద్దు చేస్తుందంటూ ప్రజల్లో భయాందోళనలు సృష్టించే ప్రయత్నం చేసింది. అవేవీ పారకపోవడంతో ఇప్పుడు డీలిమిటేషన్ కింద దక్షిణ భారతదేశానికి అన్యాయం జరుగుతుందంటూ కాంగ్రెస్ సరికొత్త కుట్రలకు తెరలేపింది. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ను ముందు పెట్టి ఉత్తరదక్షిణ భారతదేశం మధ్య విభజన తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తోంది. తమిళనాడులో అధికార పార్టీ డీఎంకే, ముఖ్యమంత్రి స్టాలిన్ కుటుంబపాలనపై తీవ్ర వ్యతిరేకత ఉంది. రూ.700 కోట్ల లిక్కర్ కుంభకోణం సహా వరుసగా స్కాములు బయటపడడం ఆ వ్యతిరేకతను మరింత పెంచుతున్నాయి. ప్రజల మధ్య భావోద్వేగాన్ని రెచ్చగొట్టేందుకు జాతీయ విద్యావిధానంలో త్రిభాషా సూత్రాన్ని చూపి, హిందీని బలవంతాన రుద్దుతున్నారని తప్పుడు కథనాన్ని తీసుకొచ్చారు. ప్రయివేటు స్కూళ్లలో ఇప్పటికే త్రిభాషా సూత్రం అమలవుతుండడంతో ప్రజలు వాస్తవం అర్థం చేసుకుంటున్నారు. దీంతో డీలిమిటేషన్ లో తమిళనాడుకు, దక్షిణాదికి అన్యాయం అవుతుందన్న మరో కృత్రిమ వాదాన్ని స్టాలిన్ సృష్టించారు. దీనికి కాంగ్రెస్, బీఆర్ఎస్, కమ్యూనిస్టు తదితర పక్షాలు తందానా అంటున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే అన్న మా ఆరోపణలు నిజమని మరోసారి నిరూపితమైందంటూ' కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.



# సింగిల్‌గా మళ్లీ పవర్‌లోకి వస్తాం

- తెలంగాణ కోసం ఎంతవరకైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే
- కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం సమస్యల వలయంలో చిక్కుకున్నది
- నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాకా.. ఒక్క హామీ కూడా నెరవేర్చట్లేదు
- బెల్లం చుట్టూ ఈగలు చేరినట్లు రాష్ట్రాన్ని దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నరు
- ఆనాడు బలవంతంగా తెలంగాణను ఆంధ్రాలో కలిపారు
- మోడీ నా మెడపై కత్తి పెట్టిన తెలంగాణ కోసం నేను ఎక్కడ వెనకడుగు వేయలేదు
- ఈ నేలపై ఎవరు శాశ్వతం కాదు.. అందరూ ఒక్కో కేసీఆర్‌లా తయారు కావాలె
- మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి సంచలన వ్యాఖ్యలు

**చట్టం, గజ్వేల్:** రానున్న రోజుల్లో బీఆర్ఎస్‌దే అధికారం అని మాజీ సీఎం కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సింగిల్‌గానే అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. గోదావరిఖని నుంచి మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాదయాత్ర...కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు చేరుకుంది. ఈ బృందంతో భేటీ అయిన కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. బెల్లం చుట్టూ ఈగలు చేరినట్లు తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఎలాంటి ఇబ్బందులు లేవన్నారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం సమస్యల వలయంలో చిక్కుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం ఎంతవరకైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమేనని కేసీఆర్ పేర్కొన్నారు. అందరూ ఒక్కో కేసీఆర్‌ల తయారై సమస్యలపై పోరాడాలన్నారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని నేతలకు కేసీఆర్ దిశనిర్దేశం చేశారు. కాళేశ్వరం నీళ్లు అందక పంటలు ఎండిపోతున్నాయన్నారు.

**ఇందిరాగాంధీ మోసం..**

రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గోదావరి కన్నీటి గోస పేరిట రామగుండం నుంచి ఎర్రవల్లి వరకు 200 మందితో...180 కిలోమీటర్ల పాదయాత్ర వారం రోజుల పాటు కొనసాగి శనివారం ముగిసింది. పాదయాత్రకు వచ్చిన వీరి బృందం కేసీఅర్ సమావేశమయ్యారు. పదేళ్ల తెలంగాణలో ఎలాంటి ఇబ్బందులు లేవని మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. ఇప్పుడు సమస్యల్లో చిక్కుకుందని చెప్పారు. ఆనాడు ప్రధాని మోదీ తన మెడపై కత్తి పెట్టినా తెలంగాణ కోసం తాను ఎక్కడ వెనకడుగు వేయలేదన్నారు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే అన్నారు. తెలంగాణకు ఆనాడు ఇందిరాగాంధీ మోసం చేసిందని విమర్శించారు. ఏపీలో కూటమి లేకుంటే సీఎం చంద్రబాబు గెలిచేవారు కాదని కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆనాడు బలవంతంగా తెలంగాణను ఆంధ్రాలో కలిపారని కేసీఆర్ అన్నారు. ఈ నేలపై ఎవరు శాశ్వతం కాదన్న ఆయన.. అందరూ ఒక్కో కేసీఆర్ లా తయారు కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ హక్కుల కోసం పోరాడాలని దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ నోటికి వచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి, ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదని మండిపడ్డారు. మేనిఫెస్టోలో పెట్టకపోయిన రైతుబంధు, కల్యాణ లక్ష్మి వంటి పథకాలను ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వదేనని మాజీ సీఎం కేసీఆర్ అన్నారు.



# ఆన్‌లైన్ గేమింగ్ వెబ్‌సైట్లపై కొరడా



**చట్టం ఢిల్లీ:** దేశవ్యాప్తంగా ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లు, వెబ్‌సైట్లపై కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. జీఎస్టీ ఇంటెలిజెన్స్ విభాగం 357 బెట్టింగ్ యాప్స్, వెబ్‌సైట్లను నిలిపివేసినట్లు ప్రకటించింది. ఈ చర్యలలో భాగంగా 2,400 బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేయడం, 166 మ్యూల్ అకౌంట్లను నిలిపివేయడం, మొత్తం రూ. 126 కోట్ల నగదును స్తంభింపచేయడం జరిగింది. దేశవ్యాప్తంగా 700కు పైగా ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ ఉన్నట్లు గుర్తించిన అధికారులు, వీటి ద్వారా ప్రజలను మోసగిస్తూ పెద్ద ఎత్తున డబ్బులను విదేశాలకు తరలిస్తున్నట్లు గుర్తించారు. ప్రధానంగా మ్యూల్ బ్యాంక్ అకౌంట్స్ ద్వారా లావాదేవీలు నిర్వహిస్తూ, హవాలా మార్గంలో డబ్బును మళ్లిస్తున్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. బెట్టింగ్ యాప్స్ కు ప్రచారం చేస్తున్న బాలీవుడ్, టాలీవుడ్ స్టార్లపై జీఎస్టీ ఇంటెలిజెన్స్ దృష్టి సారించింది. వీరు ఈ యాప్స్ ప్రమోషన్ ద్వారా అమాయక ప్రజలను మోసగించారని ఆరోపణలు వచ్చాయి. ఇప్పటికే పలువురు సినీ ప్రముఖులను విచారించేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. 166 మ్యూల్ బ్యాంక్ అకౌంట్లను ఫ్రీజ్ చేయడంతో పాటు రూ. 126 కోట్ల రూపాయలను నిలిపివేశారు. బెట్టింగ్ యాప్స్ హవాలా మనీ ల్యాండరింగ్ ద్వారా డబ్బులను విదేశాలకు తరలిస్తున్నట్లు గుర్తింపు. మ్యూల్ అకౌంట్లను ఉపయోగించి డబ్బులను చిత్తుగా తరలిస్తున్న ముఠాలను అదుపులోకి తీసుకునే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం, డిజిటల్ మోసాలను అరికట్టేందుకు త్వరలో కొత్త చర్యలు తీసుకోనుంది. ఇప్పటికే ఆర్బీఐ, జీఎస్టీ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈ వ్యవహారాన్ని పక్కాగా విచారిస్తున్నాయి. అంతర్జాతీయ స్థాయిలో కూడా బెట్టింగ్ వెబ్‌సైట్లు, హవాలా లావాదేవీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులు భావిస్తున్నారు.


**యన్నీ యాదవ్‌పై లుకౌట్ నోటీసులు..**

అలాగే రాష్ట్రంలో బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్ కేసులో పోలీసులు పట్టు బిగిస్తున్నారు. యూట్యూబర్ సన్నీయాదవ్‌పై పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. సన్నీ యాదవ్ విదేశాల్లో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. సన్నీ యాదవ్‌పై నూతనకల్ పీఎస్‌లో కేసు నమోదైంది. యూట్యూబ్ వీడియోలతో బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేస్తున్న సన్నీయాదవ్‌పై ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసి సూర్యాపేట జిల్లా ఎస్పీ సోషల్ మీడియా ఖాతాకు ట్యాగ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసును సుమోటోగా తీసుకుని విచారణ చేపట్టిన సూర్యాపేట జిల్లా నూతనకల్ పోలీసులు.. సన్నీ యాదవ్ కోసం గాలిస్తున్నారు. సూర్యాపేట జిల్లా నూతనకల్ మండల కేంద్రానికి చెందిన సన్నీ యాదవ్ సామాజిక మాధ్యమాల ద్వారా బెట్టింగ్ యాప్‌లను ప్రచారం చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నట్లు పలు ఫిర్యాదులు వచ్చాయి. అయితే, లండన్‌లో ఉన్న అతనిపై సూర్యాపేట జిల్లా సైబర్ క్రైం పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు.

# చెన్నైలో దొంగల ముఠా సమావేశం


- లిక్కర్ దొంగలు, ల్యాండ్ మాఫియా ఒక్కటై భేటీ అయ్యారు
- కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపాటు

**చట్టం, కరీంనగర్:** డీలిమిటేషన్ పై చెన్నైలో జరిగిన అఖిలపక్ష సమావేశంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. చెన్నై సమావేశం దొంగల ముఠా సమావేశంగా అభివర్ణించారు. లిక్కర్ దొంగలు ల్యాండ్ మాఫియా ఒక్కటై చంబల్ లోయ ముఠాగా మారి సమావేశమయ్యారని విమర్శించారు. అనేక అవినీతి కుంభకోణాల్లో డీఎంకే కూరుకుపోయిందని దాన్నుంచి ప్రజలు దృష్టిని మళ్లించేందుకు డీలిమిటేషన్ పేరుతో దొంగలంతా సమావేశం అయ్యారని ఆరోపించారు. ఆలు లేదు..చూలు లేదు.. అల్లుడి పేరు సోమలింగం అన్నట్లుగా ప్రతిపక్షాల తీరుందని విమర్శించారు. డీలిమిటేషన్ పై ఇంతవరకు గైడ్ లైన్స్ వెలువడనే లేదని, డీలిమిటేషన్ వల్ల దక్షిణాదిలో సీట్లు తగ్గే ప్రసక్తే ఉండదని స్పష్టం చేశారు. లిక్కర్ మాఫియా ల్యాండ్ మాఫియా దోచుకున్నది దాచుకోవడానికి, అవినీతి స్కాంల నుండి బయటపడడానికి దొంగలంతా ఒక్కటై చైన్నైలో సమావేశం అయ్యారని విమర్శించారు.



# స్టాక్ మార్కెట్ పేరుతో రూ.1.22 కోట్ల మోసం

- యూపీకి చెందిన ఓ వ్యక్తిని అరెస్ట్ చేసిన హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు
- నిందితుడి నుంచి 11 ఏటీఎం కార్డులు, 2 సెల్‌ఫోన్లు, 11 సిమ్‌కార్డులు స్వాధీనం
- నిందితుడిపై దేశవ్యాప్తంగా 23 కేసులు ఉన్నట్లు గుర్తింపు



**చట్టం, హైదరాబాద్:** స్టాక్ మార్కెట్ పేరుతో మోసాలకు పాల్పడుతున్న ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన అంకిత్ అరోరాను హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి నుంచి 11 ఏటీఎం కార్డులు, 2 సెల్‌ఫోన్లు, 11 సిమ్‌కార్డులు స్వాధీనం చేసుకున్నారు. అంకిత్ అరోరా స్టాక్ మార్కెట్ పేరుతో సికింద్రాబాద్‌కు చెందిన వ్యక్తి నుంచి రూ.1.22 కోట్లు కాజేశాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన సైబర్ క్రైం పోలీసులు.. అంకిత్‌ను అరెస్టు చేశారు. నిందితుడిపై దేశవ్యాప్తంగా ఇప్పటికే 23 కేసులు ఉన్నాయని పోలీసులు తెలిపారు.

# రాష్ట్రంలో మరో 10,954 కొలువులు

- మాజీ వీఆర్వోలు, వీఆర్‌ఏల నుంచి ఆప్షన్ తీసుకుని జీపీవోగా నియామకం
- ఆర్థిక శాఖ క్లియరెన్స్.. త్వరలోనే నోటిఫికేషన్

చట్టం, హైదరాబాద్: తెలంగాణలో రెవెన్యూ శాఖలో కొత్తగా 10,954 గ్రామ పాలనా అధికారుల పోస్టులు మంజూరు చేశారు. గ్రామ పరిపాలనను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం 10,954 మంది గ్రామ స్థాయి అధికారులను నియమించనుంది. వారిని గ్రామ పాలన అధికారులుగా పిలవనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం శనివారం ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మాజీ వీఆర్వోలు, వీఆర్‌ఏల నుంచి ఆప్షన్ తీసుకొని వారిని "గ్రామ పలానా అధికారి (జీపీవో)"లుగా నియమించనున్నారు. ఇందుకు సంబంధించిన తదుపరి చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖను ఆర్థిక శాఖ కోరింది. ఇక, మార్చి 6వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో... రాష్ట్రంలో 10,954 రెవెన్యూ గ్రామాలకు గ్రామ పాలన అధికారులను నియమించాలని నిర్ణయం తీసుకున్నారు. గత ప్రభుత్వం వీఆర్ఓ, వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేయడంతో పాటు వీఆర్ఓ, వీఆర్ఏలను ఇతర ప్రభుత్వ శాఖల్లో విలీనం చేసింది. తాజాగా మళ్లీ గ్రామ పాలన అధికారులను నియమించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుందని మంత్రి పొంగులేటి వెల్లడించారు. రెవెన్యూ గ్రామాలకు 10,954 గ్రామాలకు గ్రామ పాలన అధికారుల నియమించనున్నట్టుగా తెలిపారు.

# త్వరలో రాష్ట్రానికి బీజేపీ కొత్త చీఫ్

- అధ్యక్షుడిని స్టేట్ కమిటీ డిసైడ్ చేస్తే రబ్బర్ స్టాంప్‌లాగే ఉంటరు
- పార్టీ కొత్త అధ్యక్షుడు సీఎంతో రహస్య భేటీలు నిర్వహించొద్దు
- గతంలో కొంతమంది గ్రూపిజంతో పార్టీకి నష్టం
- ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి సంచలన కామెంట్స్
- రాష్ట్ర అధ్యక్షుడు పదవి రేసులో లేనన్న కేంద్ర మంత్రి బండి సంజయ్

**చట్టం, హైదరాబాద్:** బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. సెంట్రల్ కమిటీనే తెలంగాణకు కొత్త అధ్యక్షుడిని నియమించాలని డిమాండ్ చేశారు. గతంలో కొంతమంది గ్రూపిజం కారణంగా పార్టీకి నష్టం జరిగిందని ఆరోపించారు. మరోవైపు.. తాను అధ్యక్ష పదవిలో రేసులో లేనంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ కుండబద్దలు కొట్టారు. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'త్వరలో తెలంగాణకు కొత్త బీజేపీ అధ్యక్షుడు వస్తారు. అధ్యక్షుడిని స్టేట్ కమిటీ డిసైడ్ చేస్తే రబ్బర్ స్టాంప్‌లాగే ఉంటారు. సెంట్రల్ కమిటీనే రాష్ట్ర అధ్యక్షుడిని నియమించాలి. గతంలో కొంతమంది గ్రూపిజంతో పార్టీకి నష్టం జరిగింది. మంచి నాయకులు, ఎంపీలు, ఎమ్మెల్యేల చేతులు కట్టేశారు. తెలంగాణలో ఫ్రీ హ్యాండ్ ఇస్తే బీజేపీ అధికారంలోకి వస్తుంది. కొత్త అధ్యక్షుడు సీక్రెట్ మీటింగ్స్ పెట్టుకోవద్దు' అంటూ వ్యాఖ్యలు చేశారు. అంతకుముందు, కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ..'నేను రాష్ట్ర అధ్యక్షుడు పదవి రేసులో లేను. రాష్ట్ర అధ్యక్ష పదవి రావాలని కూడా కోరుకోవడం లేదు. నాకు కేంద్ర మంత్రి పదవిని అమిత్ షా ఇచ్చారు. ఆ బాధ్యతలు నెరవేరుస్తున్నాను. జాతీయ నాయకత్వం ఏ బాధ్యత ఇచ్చినా స్వీకరిస్తాను' అని చెప్పుకొచ్చారు. అయితే, కొద్దిరోజులుగా తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవిపై కాషాయపార్టీలో కోల్డ్ వార్ నడుస్తోంది. స్థానిక బీజేపీ నేతలు ఒకరిపై మరొకరు పరస్పర విమర్శలు చేసుకుంటున్నారు.



# శ్రీ రఘునాథ ఆలయ అభివృద్ధికి 20 కోట్ల నిధులు ఇవ్వండి



**చట్టం, హైదరాబాద్ :** శనివారం అసెంబ్లీ సమావేశాల్లో నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు ఇందూర్ పట్టణంలో సుమారు వెయ్యి ఏళ్ళ చరిత్ర ఉన్నటువంటి శ్రీ రఘునాథ ఆలయం నేడు శిథిలావస్థలో ఉన్న విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రముఖమైన వేములవాడ రాజన్న దేవాలయం, యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ఇంకా తెలంగాణలో ఉన్నటువంటి అనేక దేవాలయాల లాగే చారిత్రక వైభావానికి ఒక చిహ్నంగా, ఆధ్యాత్మిక చింతనకు అలవాలంగా ఉన్న ఈ ఖిల్లా రామాలయంలో రాముల వారినీ దర్శించుకోవడానికి ఉత్తర తెలంగాణలోని భక్తులతోపాటు పక్కన ఉన్న మహారాష్ట్ర ప్రాంతం నుండి భక్తులు వేల సంఖ్యలో వచ్చి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని అన్నారు. ఒకనాడు ఎంతో అంగరంగ వైభవంగా దూప దీప నైవేద్యాలు, పూజలు, సీతారామస్వామి కళ్యాణ ఉత్సవాలు ఎంతో ఘనంగా జరిగేవని అలాంటి దేవాలయం నేడు శితిల అవస్థలో ఉందని తెలీజేయడానికి ఎంతో బాధపడుతున్న అన్నారు. ఇందూరు పట్టణంలో ఉన్న రఘునాథ ఆలయంలో చరిత్ర రాష్ట్ర ప్రజలకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఆనాడు రాష్ట్రకూటుల వంశానికి చెందిన ఇంద్రుడు క్రీ.శ. 914-928 మధ్య కాలంలో ఇందూర్ ను పాలించినప్పుడు ఈ కోటను నిర్మించాడం జరిగిందని అన్నారు. 450 ఏళ్ల క్రితం ఛత్రపతి శివాజీ మహారాజ్ గురువైన శ్రీ సద్గురు సమర్థ రామదాసు మహారాజ్ ఈ ఆలయ నిర్మాణం చేయడం జరిగిందని అన్నారు. ఈ దేశంలో మొఘల్ లు వచ్చిన తరువాత ఏ రంకంగా అయితే వేల సంఖ్యలో హిందూ దేవాలయాలు కూల్చబడాయో అదేవిధంగా 1862 సంవత్సరంలో నిజాం నవాబు అక్కడ ఉన్న కోటను కేంద్ర కర్మాగారంగా మార్చి అక్కడి దేవాలయంలో పూజలను నిషేధించి ఖైదీలతో పాటు ఆ రాములోరిని కూడా బంధీ చేసిందని ఇది ఎంతటి దుర్మార్గమైన చర్యనో ఒక్కసారి ఆలోచించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ విమోచనం కోసం చేసిన పోరాటంలో పాల్గొన్న దాశరథి కృష్ణమాచార్యులు, శ్రీ వట్టికోట ఆల్వరు స్వామి, అటువంటి మహనీయులు ఎందరో ఆ ఖిల్లా జైల్లో బంధీలుగా ఉంటూనే తమ రచనలు, కవిత్వాల ధ్వరా తెలంగాణ ప్రజలను జాగృతం చేసిన మహనీయులు చారిత్రక ఆనవాళ్లు కలిగిన కోట ఇందూర్ ఖిల్లా అని అన్నారు. దాశరథి రాసిన నా తెలంగాణ కోటి రాతణాల వీణ అనే పదాలు అయన గడిపిన 8వ నెంబర్ గదిలో నేటికీ చెక్కు చెదారకుండా అలాగే ఉన్నాయన్నారు. ఎత్తనా ప్రదేశంలో కుర్మాపీఠం పైన సాక్షాత్తు సీతారాములు వారు ప్రత్యక్షమై భక్తులకు దర్శనం ఇస్తూ మనకు కనిపిస్తారు. పవిత్రమైన కోనేరు, ధ్యానమందిరం, శ్రీరామ కల్యాణ వేదిక, ఇలా దాదాపు 60 ఎకరాల విస్తీర్ణంలో రఘునాథ ఆలయం ఎంతో ఆహ్లాదకరంగా కనపడాల్సిన దేవాలయం పాలకుల నిర్లక్ష్యం కారణంగా నేడు శిధిలావస్థలో ఉందని ఆవేదన వ్యక్తం చేసారు. ఇలాంటి వెయ్యి ఏళ్ల చరిత్ర కలిగిన కోట, వందల ఏళ్ల చరిత్ర కలిగిన పురాతన దేవాలయం, దాశరథి, వట్టికోట ఆల్వరు స్వామి లాంటి మహనీయులు, తెలంగాణ విమోచన పోరాట యోధులు ఎందరో మహనీయులు గడిపిన ప్రదేశాన్ని ఒక పర్యటన కేంద్రంగా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని డిమాండ్ చేసారు. హిందువుల ఆరాధ్య దైవం అయినా రాములోరు సాక్షాత్తు కొలువైన ఉన్న ఆ పురాతన దేవాలయాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వం పైన ఉందని అన్నారు. గుడి పునః నిర్మానికి, అక్కడికి వచ్చే భక్తులకు కనీస మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేస్తే ఉత్తర తెలంగాణాలో అతి పెద్ద ఆధ్యాత్మిక కేంద్రం తోపాటు అతి పెద్ద పర్యాటక కేంద్రంగా కూడా మారుతుందన్నారు. తద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎన్నో కుటుంబాలకు ఉపాధి కలుగుతుందన్నారు. ప్రభుత్వాలు పట్టించుకోనీ కారణంగా అక్కడ దేవాలయ భూమి కబ్జాలకు గురి అవుతున్నాయన్నారు. అక్కడే ఉన్న బొడ్డెమ్మ చెరువును మినీ ట్యాంక్ బండ్ పేరుతో గత ప్రభుత్వం 22 కోట్ల నిధులు కేటాయించిన జరగవలసిన అభివృద్ధి జరగలేదని అన్నారు. శ్రీరామ నవమి రోజున దాదాపు 70 - 80 వేల భక్తులు ఖిల్లా రామలయాన్ని దర్శించుకుంటారని తెలిపారు. ఆలయ ప్రాంగణంలో పవిత్రమైన కోనేరు, శ్రీరామ కల్యాణ వేదిక, దాశరథి మందిరం, గుడి గోపురం, పైకప్పు, గోడలు మరమత్తులకు, కనీస మౌలిక సౌకర్యాలు మంచి నీరు, మరుగుదొడ్లు ఏర్పాటుకు కనీసం 20 కోట్లు స్పెషల్ ఫండ్ మంజూరు చేయవలిసిందిగా ముఖ్యమంత్రిని కోరారు. ఉత్తర తెలంగాణకు ముఖ ధ్వరం అయినా ఇందూర్ జిల్లాకి ఒక ఘనమైన చరిత్ర ఉందని దయచేసి ఇందూర్ పట్టణంలో ఉన్న రఘునాథ ఆలయా అభివృద్ధికి & ఖిల్లా కోటను పర్యటక రంగంగా తీర్చిదిద్దే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాల్సిందింగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

## సుబాబుల్ చెట్ల దొంగలు అరెస్ట్



**చట్టం రామగుండం :** GDK11 ఇంక్లైన్ వెనకాల గల పెద్దంపేట గ్రామం దగ్గరలో శుభాబుల చెట్లను కొంతమంది దొంగతనంగా తీసుకుపోతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ M.వీరారెడ్డి ఆదేశానుసారం జూనియర్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ అక్బర్ అలీ ఆధ్వర్యంలో జమదార్ బుజ్జి, ACTS టీం తో కలిసి అక్కడికి వెళ్లేసరికి టాటా ఏసీ ట్రాలీ TS22T 2739 గల దారిలో శుభాభి చెట్లను నరికి లోడ్ చేసి వెళ్ళుటకు సిద్ధంగా ఉన్న ట్రాలిని పట్టుకున్నారు. ఇది సుమారుగా ఒక టన్ను వరకు ఉంటుంది. దీని విలువ సుమారుగా 5000 వరకు ఉంటుంది. ఇట్టి ట్రాలిని ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ఆదేశానుసారం GM ఆఫీస్ నందు భద్రపరిచారు.

## రామగుండం నియోజకవర్గాన్ని టూరిజం ప్రాంతంగా తీర్చిదిద్దాలి



**చట్టం రామగుండం :** రామగుండం నియోజకవర్గం పరిశ్రమలకు, ఆధ్యాత్మికతకు పుట్టినిల్లు అని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు. ఈ మేరకు అసలే అసెంబ్లీలో ఎమ్మెల్యే ఈ విషయాలను ప్రస్తావించారు. రామగుండం నియోజకవర్గంలో ఎల్లంపల్లి ప్రాజెక్టును వద్ద నిరంతరం 5 టీఎంసీల నీరు ఉంటుందని అన్నారు. ఇదే ప్రాంతంలో రిసార్ట్స్ ఏర్పాటు చేసి టూరిజం ప్రాంతంగా అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. తద్వారా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. అంతేకాకుండా రాముని గుండాల గుట్ట, త్రిలింగ రాజరాజేశ్వర స్వామి ఆలయం, గోదావరి నది పరీవాహక ప్రాంతం ఆధ్యాత్మికతకు సూచికగా ఉన్నాయన్నారు. మరోవైపు సింగరేణి సంస్థకు సంబంధించిన 7 LEPబొగ్గు గనిని మైనింగ్ టూరిజం గా గతంలో ఏర్పాటు చేసి ప్రస్తుతం మూసివేశారన్నారు. దానిని యధావిధిగా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో పారా గ్లైడింగ్, హాట్ బెలూన్స్, మైనింగ్ టూరిజం టెంపుల్స్ ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. నది ప్రాంతంలో బోటింగ్ తదితర ఏర్పాట్లను చేయాలని కోరారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న జువ్వాడి నర్సింగరావు



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని ఐబీ గెస్ట్ హౌస్ ఎదురుగా గల ఈద్గా మసీదులో శనివారం జిల్లా మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు వసీం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు ఈ ఇఫ్తార్ విందులో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అందరం కలసి కట్టుగా ఉండాలని కలసికట్టుగా ఉంటే ఏదైనా సాధించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, అన్నం అనిల్, పుప్పాల ప్రభాకర్, ఆడెపు మధు, ఎలిశెట్టి భూమారెడ్డి, ఏఆర్ అక్బర్, ఎంబేరి సత్యనారాయణ, చిలువేరి విజయ్, మాజీ కౌన్సిలర్ ఖయ్యూమ్, రాజోజు భూమయ్య, పసుల కృష్ణప్రసాద్, చిట్యాల లక్ష్మినారాయణ, వాసం అజయ్, జెట్టి లక్ష్మణ్, అమ్ముల రాహుల్, నిఖిల్, విష్ణు, కాశీరెడ్డి, మిట్టపెల్లి భూమేష్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు భద్రత చెక్ అందజేత



**చట్టం రామగుండం కమిషనరేట్:** రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ మంచిర్యాల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ కె. నాగరాజు హెచ్ సి.444 గుండెపోటుతో మరణించగా ఆయన భార్య విజయ కుమారి కి భద్రత ఎక్స్గ్రేషియా 7,84,762/ రూపాయల చెక్ ను రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తన కార్యాలయంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబ ప్రస్తుత స్థితిగతులను సీపీ అడిగి తెలుసుకోవడం తో పాటు, వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వపరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందజేసేవిదంగా చూస్తామని తెలియజేశారు. పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం తో పాటు వారి కుటుంబాలకి అండగా ఉంటామని సీపీ అన్నారు .ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, ఏఓ శ్రీనివాస్ , సూపరింటెంట్ సంధ్య, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలి




**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నిర్మల్ జిల్లా ఐదవ మహాసభలు టిఎన్జీవో భవన్లో జరిగినాయి స్వాతంత్రం ప్రజాస్వామ్యం, సోషలిజం జెండాను ఆవిష్కరించి భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగారపు రజినీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి పూర్తిగా విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుంది దాన్లో భాగంగానే రాష్ట్రంలో విద్యా రంగంలో అనేక సమస్యలు ఉన్న సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది, అనేక శాఖలకు మంత్రులు ఉన్న విద్యాశాఖకు మాత్రం మంత్రులను కేటాయించకుండా ముఖ్యమంత్రి దగ్గరనే శాఖ పెట్టుకుని నిర్లక్ష్యం చేయడం సరైనది కాదని మండిపడ్డారు, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ 7500 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నాయి సకాలంలో విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు పై చదువులకు దూరం అవుతున్నారు. కావున పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి అదే విధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చరర్స్ పోస్టులను భర్తీ చేసి మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని అన్నారు, ప్రభుత్వ పాఠశాలల్లో శిథిలావస్థలో ఉన్న వాటిని మౌలిక వసతులు కల్పించి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి అద్దభవన్లో కొనసాగుతున్న సంక్షేమ హాస్టల్లో గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి పెంచిన మెనూ అమలు చేయాలి విద్యార్థులకు పౌష్టికాహారమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో డివిజన్కు ఒక పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేస్తామని హామీ నిర్మల్ ప్రభుత్వం ఇంజనీరింగ్ కళాశాల ప్రభుత్వ ఐటిఐ కళాశాల ఏర్పాటు చేయాలి ఖానాపూర్ సెంటర్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి అదేవిధంగా బడ్జెట్ సమావేశాలలో విద్యారంగానికి తగిన ప్రాధాన్యత ఇవ్వకపోవడం సిగ్గుచేటు తెలంగాణ రాష్ట్రం కొట్లాడితే తెలంగాణలో విద్యను ఎందుకు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు విద్యాశాఖ మంత్రి నియమించి విద్యారంగ సమస్యలు పరిష్కరించకుంటే భవిష్యత్తులో విద్యారంగ సమస్యల పైన పోరాటాలకు విద్యార్థులు సిద్ధం కావాలని పిలుపునిచారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి దిగంబర్, నితిన్, శేఖర్, అరవింద్, శివ, మహేష్, అక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ వర్ధంతి సందర్భంగా నేడు రక్తదాన శిబిరం

- **ఎంపీడీవో కార్యాలయం ఎదుట రక్తదాన శిబిరం ఏర్పాటు**



**చట్టం,షాద్ నగర్ ప్రతినిధి:** స్వాతంత్ర్య సమర యోధులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల వర్ధంతి సందర్భంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, భారత విద్యార్థి ఫెడరేషన్ , తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటియు, గిరిజన సంఘం, జన విజ్ఞాన వేదికతో పాటు పలు ప్రజా సంఘాలు కలిసి ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నాయి. ఫరూక్ నగర్ ఎంపిడిఓ కార్యాలయంలో మార్చి 23న ఉదయం 9 గంటలకు ఈ శిబిరం ప్రారంభం కానుంది. యువత, విద్యార్థులు, మేధావులు ముందుకు రావాలి స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడానికి రక్తదానం వంటి సామాజిక కార్యక్రమాల్లో యువత, విద్యార్థులు, మేధావులు, విద్యావంతులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ప్రజా సంఘాల నేతలు పిలుపునిచ్చారు. అవసరమైన వారికి రక్తం అందించేందుకు షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో రక్తసేకరణ జరుగుతుందని, ఎక్కువ మంది దాతలు ముందుకు రావాలని వారు కోరారు.రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచి, భగత్‌సింగ్ ఆశయాలను కార్యరూపం దిద్దాలని ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎన్. రాజు, ఏటూరి కురుమయ్య, ఈశ్వర్ నాయక్, శ్రీను నాయక్, బిజిలి సత్యం, రవికుమార్, రాజు, ప్రవీణ్, శ్రీకాంత్, ఎస్ఎఫ్ఐ గంగారం పాల్గొన్నారు.

## విద్యార్థుల విజ్ఞాన యాత్ర



**చట్టం: శంకరపట్నం :** విద్యార్థులకు విద్యాపరమైన అవగాహన కల్పించేందుకు, వారి తల్లిదండ్రులు, గ్రామస్తుల ఆధ్వర్యంలో విజ్ఞాన యాత్ర నిర్వహించబడింది. ఈ యాత్రలో విద్యార్థులు కాళేశ్వరం ప్రాజెక్టు మరియు కాళేశ్వరం ముక్తీశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్కాకుల కోటేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు కాలేశ్వరం, ప్రాజెక్టు నిర్మాణ విశేషాలను, ఆనకట్టకు సంబంధించిన ముఖ్యమైన విషయాలను తెలుసుకున్నారు. అలాగే, కాలేశ్వరంలోని త్రివేణి సంగమం (గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల కలయిక) లో పుణ్యస్నానాలు ఆచరించి, ముక్తీశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించారు. దేవాలయ నిర్మాణ శైలి, కళాఖండాలను చూసి విద్యార్థులు ఎంతో ఆశ్చర్యానికి గురయ్యారు. ప్రయాణ మార్గంలో, విద్యార్థులు భూపాలపల్లి సమీపంలోని థర్మల్ పవర్ ప్లాంట్‌ను, ఒక ఉద్యానవనాన్ని కూడా సందర్శించారు. ఈ విజ్ఞాన యాత్రలో మాజీ ఎస్ఎంసి చైర్మన్ అనిత, తల్లిదండ్రులు రజిని, శీను, సదానందం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గోటి తలంబ్రాలను పంపిణి చేసిన సిఐ సైదా



**చట్టం, సిద్దిపేట (దుబ్బాక) :** శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ నిర్వహిస్తున్నటువంటి భద్రాచల సీతా రాముల కల్యానానికి అందించే గోటి తలంబ్రాలు శుక్రవారం నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు సిఐ సైదాకు అందజేయగా, సిఐ సైదా చేతుల మీదుగా పోలీస్ డిపార్ట్మెంట్ వారికి అందజేశారు. ఈ సందర్భంగా సిఐ సైదా మాట్లాడుతూ రామకోటి రామరాజు ఆధ్యాత్మిక కృషి, పట్టుదల అమోఘం అన్నారు. గోటితో వడ్లను వలిచి అందించే అద్భుత కార్యక్రమానికి శ్రీకారం చుట్టి రామభక్తిని చాటుకున్న రామకోటి రామరాజు అభినందనీయం అన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే



**చట్టం, బాసర :** భారతదేశంలో పవిత్ర పుణ్యక్షేత్రమైన చదువుల తల్లి బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ దేవీ అమ్మవారి ఆలయ క్షేత్రంలో శనివారం బిజెపి రాష్ట్రా ఉపాధ్యక్షులు, ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రా రెడ్డి కుటుంబ సభ్యులతొ కలిసి దర్శించుకున్నారు. అనంతరం వీరికి ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికి అంతకుముందు వీరికి ఆలయ గర్భగుడిలో కుంకుమార్చన ప్రత్యేక పూజలు చేపట్టగా వేద పండితులు వేదమంత్రాల మధ్య మహా మంగళ హారతినిచ్చి అనంతరం లడ్డు తీర్థ ప్రసాదాలను అందించారు. అమ్మవారి సన్నిధిలోనీ ప్రత్యేక అక్షరాభ్యాస మండపంలో ఆలయ అర్చకుల చేత కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు రామచంద్ర రెడ్డి దంపతులకు అమ్మవారి హారతి, తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. వీరి వెంట మాజీ జెడ్పిటిసి పోగుల రాజేశ్వర్, బిజెపి మండల అధ్యక్షుడు.పుట్నాల. సాయినాథ్ పటేల్ తదితరులు ఉన్నారు.

## నూతన ఎమ్మార్వో కార్యాలయానికి నిధుల మంజూరు



**చట్టం, కుబీర్ :** ఎన్నో సంవత్సరాలుగా తహసిల్దార్ కార్యాలయం లేక ఇబ్బందులు పడుతున్న ప్రజానీకానికి ఎమ్మెల్యే పవర్ రామరావు పటేల్ శుభవార్తను అందించారు. భవన నిర్మాణానికి 50 లక్షల రూపాయల ఎస్. డి. ఎఫ్.నిధులు మంజూరైనట్లు ఆయన చెప్పారు. గత కొన్ని సంవత్సరాలుగా కార్యాలయం లేక అక్కడి ఆసుపత్రి గది, ప్రస్తుతం బీసీ హాస్టల్ భవనంలో తహసీల్దార్ కార్యాలయం ఉంది. దీంతో సంవత్సరాల తరబడి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ప్రస్తుతం కార్యాలయం నిర్మిస్తే ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది. భవన నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో కుబీర్ మండల ప్రజలు, బిజెపి నాయకులు, అధికారులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు చెప్పారు. మారుమూల మండలమైన కుభీర్ లో భవన నిర్మాణానికి నిధులు మంజూరు కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## భగత్ సింగ్ స్మారక జిల్లా స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం




**చట్టం ధర్పల్లి:** షహీదే భగత్ సింగ్ 94 స్మారక క్రీడా పోటీలను శనివారం ధర్పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ నాయకురాలు సంధ్య ప్రారంభించారు. జిల్లాస్థాయి నుండి కబడ్డీ ,వాలీబాల్ ,చెస్ ,పోటీలకు క్రీడాకారులు హాజరైనందున వారికి అభినందనలు తెలిపారు. పి వై ఎల్.. ఏఐకేఎంఎస్,. ఆధ్వర్యంలో ఈ క్రీడలు నిర్వహించబడుతున్నట్లు ఆమె సూచించారు. జాతీయస్థాయి క్రీడల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ను కేటాయించి క్రీడాలను ప్రోత్సహించాలని ఆమె సూచించారు. క్రీడలు యువకుల్లో మానసికల్లాసాన్ని శారీరక దారుఢ్యాన్ని కలిగిస్తాయని, ప్రతి ఒక్కరు క్రీడల్లో పాల్గొనాలని ఆమె సూచించారు. క్రీడల నిర్వాహకులు ఐఎఫ్టియు నాయకులు వీ. బాలయ్య, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, నాయకులు కార్యకర్తలు క్రీడాకారులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వడగండ్ల వానతో నష్టపోయిన పంటలకు పరిహారం అందించాలి



**చట్టం ధర్పల్లి:** శుక్రవారం సాయంత్రం సీతయిపేట్, వాడి, ఓన్నజీపేట్, మద్దుల్తాండాలో కురిసిన వడగళ్ల వానకు సుమారు 200 ఎకరాల్లో వరి, మామిడి ,తోటలకు నష్టం జరిగిందని దానికి ప్రభుత్వం పరిహారం రైతులకు అందించాలని, బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి డిమాండ్ చేశారు. శుక్రవారం రైతులతో కలిసి వడగండ్ల వానకు నష్టపోయిన పంటలను ఆయన పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం ఫసల్ బీమా యోజన రాష్ట్రాలను భాగస్వాములు చేసుకోవాలని కోరినప్పటికీ ,తెలంగాణ రాష్ట్రం అప్పటి భరోసా ప్రభుత్వం కేంద్రంతో విభేదించి భాగస్వామ్యం కాలేదని, ఇలాంటి నష్టాలు జరిగినప్పుడు ఫసల్ బీమా యోజన రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జీర్రా మహిపాల్, కరక గంగారెడ్డి,దాసు, మహేష్ , చిలుక నరేష్ బిజెపి మండల నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## పవిత్ర పరివర్తన జ్ఞాన దీక్షలను జయప్రదం చేద్దాం



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** భీం దీక్ష జ్ఞానం కోసం దీక్ష పవిత్ర మాసాన్ని మార్చి 15 నుండి ఏప్రిల్ 14 వరకు నిర్వహిస్తున్నామని స్వేరో సర్కిల్ కమాండర్ సంధ్య &అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, యువత మహనీయుల చరిత్రను గమనించి, వారి త్యాగాలను, ఆలోచనలను అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందని విద్యార్థులకు విద్యార్థి తల్లిదండ్రులకు ఆయన సూచించారు.గౌతమ బుద్ధుడు, సంత్ కబీర్, సంత్ రవిదాస్, ఛత్రపతి శివాజీ మహారాజ్, లాహుజీ సాల్వే, జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, సాహు మహారాజ్, సంత్ సేవాలాల్, నారాయణ గురు, పెరియార్ రామస్వామి నాయకర్, డా. బి.ఆర్. అంబేద్కర్ వంటి మహనీయులు సామాజిక న్యాయం, సమానత్వం, స్వతంత్రత కోసం చేసిన పోరాటాలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు.

**పవిత్ర పరివర్తన జ్ఞాన దీక్ష లక్ష్యం**

కడపటి వాడు మొదటి వాడిగా మారాలంటే జ్ఞానం, పోరాటపటిమ, ఆత్మగౌరవం అవసరం. భీం దీక్ష ద్వారా యువతలో జ్ఞాన తృష్ణ పెంచి, సామాజిక మార్పుకు దోహదపడేలా చేయడమే దీని ముఖ్య ఉద్దేశం. మహనీయుల ఆశయాలను సాకారం చేసుకోవడమే వారిపై నిజమైన కృతజ్ఞత అని అశోక్ పేర్కొన్నారు. జ్ఞానం, సమర్ధత, ఆత్మగౌరవం ఈ మూడు ఆయుధాలతో భవిష్యత్తును మనమే తీర్చిదిద్దుకుందాం " అని విద్యార్థులకు, యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**చట్టం: శంకరపట్నం:** మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు శనివారం పంపిణీ చేశారు. శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరవ్వడంతో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.

## స్కానింగ్ సెంటర్ల పై చర్యలు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్..




**చట్టం కామారెడ్డి ప్రతినిధి:** నిబంధనలు పాటించని స్కానింగ్ సెంటర్లపై కఠినచర్యలు తీసుకోవాలని జిల్లా జడ్జి వరప్రసాద్ అధికారులకు సూచించారు. శనివారం కలెక్టర్ చాంబర్‌లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో లింగ నిర్ధారణ పరీక్ష చట్టం అమలు పై కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ స్కానింగ్ కేంద్రాల్లో రికార్డుల నిర్వహణ పకడ్బందీగా ఉండేలా చూడాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షా చట్టం నిబంధనలు అమలయ్యేలా పర్యవేక్షించాలన్నారు. నిబంధనలు పాటించని సెంటర్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. స్కానింగ్ కేంద్రాలను తనిఖీ చేయాలి స్కానింగ్ కేంద్రాలను వైద్య శాఖ అధికారులు తరచుగా తనిఖీ చేయాలని కలెక్టర్ ఆశిష్‌సంగ్వాన్ ఆదేశించారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న స్కానింగ్ కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో జిల్లా వైద్యశాఖ అధికారి చంద్రశేఖర్, ప్రోగ్రాం ఆఫీసర్లు శిరీష, విద్య, ప్రభు కిరణ్, ఐఎంఏ కార్యదర్శి అరవింద్, ఇన్‌ఛార్జి డెమో వేణుగోపాల్ పాల్గొన్నారు.

## కల్వర్ట్ పని మొదలు




**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని 36 వవార్డు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మూడు రోజులలో కల్వర్ట్ పని మొదలు పెట్టిస్తా అని చెప్పి శనివారం రోజు పని ప్రారంభం చేపించినందుకు ఆర్మూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డికి, వార్డు ప్రజల తరుపున మాజీ కౌన్సిలర్ డార్లింగ్ రమేష్ ధన్యవాదములు తెలిపారు.

## ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన జువ్వాడి..



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం బండలింగపూర్ గ్రామంలో కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించినందుకు రాహుల్ గాంధీ, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, బట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్ మొదలగు వారి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జువ్వాడి మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలోనే సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకొని రాజ్యాంగబద్ధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తానని ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు కల్పించారని అన్నారు. ఈ నిర్ణయంతో అనేకమంది బీసీలకు న్యాయం జరుగుతుందని, రాజకీయ అభివృద్ధికి సోపానమని జువ్వాడి నర్సింగరావు అన్నారు. బండలింగాపూర్ గ్రామానికి సుమారు ఒక కోటి రూపాయల వరకు నిధులు ఇప్పటికే మంజూరు చేశామని బండా లింగాపూర్ ప్రజలకు తెలియజేస్తున్నామని జువ్వాడి అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి,మెట్ పల్లి మండల ఉపాధ్యక్షులు ఇల్లేందుల రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు జంగిటి రాజేందర్,రెండ్ల రాజు, సొన్నాయిల శేఖర్, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేడే పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**చట్టం బీబీపేట్ :** బీబీపేట్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1981 82 విద్యా సంవత్సరం బ్యాచ్ ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు కార్యక్రమ నిర్వాహకులు గూడెపు రఘువీర్, ఉప్పల అనంతకుమార్, చింతకింది సిద్ధరాములు ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు 43 సంవత్సరాల క్రితం విద్యాభ్యాసం చేసిన పాఠశాలలోనే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, ఈ సందర్భంగా విద్యా బుద్ధులు నేర్పిన గురువులను సైతం ఆహ్వానిస్తున్నట్లు వారు వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ పారిశ్రామికవేత్త టి. సుభాష్‌రెడ్డి హాజరౌతున్నారని వారు వివరించారు. ఎప్పుడో విడిపోయిన మిత్రులతో కలిసి ఆత్మీయ పలకరింపుల కోసం స్థానిక పాఠశాలలోనే వేదిక ఏర్పాటు చేసినట్లు, ఈ కార్యక్రమంలో ప్రతిఒక్క పూర్వ విద్యార్థి తన కుటుంబసభ్యులతో హాజరౌతున్నట్లు అందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు వివరించారు. అయితే ఈ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహణ, ఏర్పాట్ల పట్ల మండల కేంద్రంలో చర్చనీయాంశంగా మారడం విశేషం .

## జంబి హనుమాన్ మందిరంలో అన్నదానం



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని జంబి హనుమాన్ మందిరం ప్రాంగణంలో శనివారం రోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. నేటి అన్న దాతలకు ఆలయ కమిటీ తరఫున చైర్మన్ రేగుల సత్యనారాయణ, దోండి రమణలు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఇలాగే దాతలు ముందుకు వచ్చి తమ సహాయ సహకారాలు అందించాలని ఆలయ అభివృద్ధికి భక్తులందరూ పాటుపడాలని, శని, మంగళ వారాల్లో రాత్రి 7 గంటల నుండి 9 గంటల వరకు భజన కార్యక్రమం ఉంటుందని అట్టి కార్యక్రమానికి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి ఆ దేవుని కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు

**చట్టం న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్లాలోని, వర్ని జడ్పిటిసిగా ఒక పర్యాయం, మోస్రా జడ్పిటిసిగా ఒక పర్యాయం, రెండు మండలాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినమాజీ జెడ్పిటిసి గుత్ప విజయ భాస్కర్ రెడ్డికి,పలువురు సొసైటీ అధ్యక్షులు, పలువురు మాజీ సర్పంచులు భాస్కర్ రెడ్డి యొక్క 47వ జన్మదినాన్ని పురస్కరించుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదినాన్ని తెలియజేసిన వారిలో గోవురు సొసైటీ చైర్మన్ పొట్టం గారి సుధాకర్ రెడ్డి, చింతకుంట సాకార సొసైటీ చైర్మన్ గుడిపల్లి గంగా రెడ్డి, గోవుర్ మాజీ సర్పంచ్ కట్కూరి నరేందర్ రెడ్డి, చింతకుంట మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు కర్మంగలి విమల లింగయ్య, ఎడ్ల పోతారెడ్డి, మోస్రా మాజీ విడిసి చైర్మన్ శ్యామ కూర రామకృష్ణారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నాయుడు గోపిరెడ్డి తో పాటు, పలువురు నాయకులు పాల్గొన్నారు.



# దోషులకు శిక్ష పడడంలో బాధ్యతగా వ్యవహరించాలి

- **కన్విక్షన్ శాతం పెంచాలి**
- **పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**




**చట్టం రామగుండం కమిషనరేట్:** నేరస్థులకు శిక్ష పడితేనే నేరాల సంఖ్య తగ్గుతుందని, బాధితులకు న్యాయం జరిగే విధంగా కోర్టు కానిస్టేబుళ్లు కృషి చేయాలని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝా అన్నారు.రామగుండము కమిషనరేట్ కార్యాలయంలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ లలో పనిచేస్తున్న కోర్టు డ్యూటీ అధికారులు, లైజనింగ్ అధికారులతో సీపీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సిపి మాట్లాడుతూ..... నేరస్థులకు శిక్ష పడే విధంగా సాక్షులను ప్రవేశపెట్టి ట్రయల్ సజావుగా జరిగేలా చూడాలని సీపీ సూచించారు. కోర్టులో బాధితులకు న్యాయం జరిగే విధంగా మానవత్వం తో మెదలాలి, దోషులకు శిక్ష పడడంలో కోర్టు కానిస్టేబుళ్ల బాధ్యత చాలా కీలకమైదని, నేరస్థులకు వారెంట్స్, సమన్లు సత్వరమే ఎగ్జిక్యూట్ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కోర్టు ప్రాసిక్యూషన్‌కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు తెలియజేయాలని, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సలహాలు, సూచనలు పాటించాలని, కోర్టులో పెండింగ్‌లో ఉన్న ట్రయల్ కేసులు, వారెంట్లు, సమన్లు సీసీటీఎన్ఎస్‌లో డాటా ఎంట్రీ చేయాలని సూచించారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటే బాధితులకు మనపై నమ్మకం పెరుగుతుందన్నారు. మేజిస్ట్రేట్ , బాధితులు కోర్ట్ డ్యూటీ కానిస్టేబుల్ మంచిగా క్రమశిక్షణ, నిబద్ధతతో పని చేస్తారని నిందితులకు శిక్ష పడడంలో చాలా కృషి చేశాడు అని చెప్పాలి. ఏదైనా నేరం చేసిన వారికీ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులకు తప్పకుండా శిక్షపడేలా కృషి చేయాలి. కోర్ట్ డ్యూటీ విధుల్లో క్రమశిక్షణ నిబద్ధతతో పనిచేస్తూ హత్య, హత్య యత్నం, చీటింగ్ కేసు లలో నిందితులకు శిక్షలు పడే విధంగా కృషిచేసిన, లోక్ అదాలత్ కేసులలో ప్రతిభ చూపిన కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ కి సిపి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేయడం జరిగింది.సమీక్ష సమావేశంలో అదనపు డీసీపీ (అడ్మిన్) రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లా రెడ్డి, లీగల్ సెల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, సీసీఆర్‌బీసీ ఇన్‌స్పెక్టర్ సతీష్, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, సిసి హరీష్‌తో పాటు పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌ల కోర్టు డ్యూటీ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## ఆసక్తి ఉన్న రంగాల్లో నిరుద్యోగులకు శిక్షణ ఇవ్వాలి



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** జిల్లాలో నిరుద్యోగ యువతకు ఆసక్తి ఉన్న రంగాల్లో శిక్షణ నిచ్చి ఆర్థికంగా ఎదిగేందుకు ఉపాది కల్పించేలా అధికారులు కార్యాచరణ అమలు చేయాలనీ జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్ ఆదేశించారు. శనివారము తన చాంబర్ లో జిల్లా స్తా యీ స్కిల్ కమిటి సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కలెక్టర్ చైర్మెన్ గ 16 మంది సభ్యులతో జిల్లా స్థాయీ కమిటి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాది లభించేందుకు అవసరమైన నైపుణ్యత, శిక్షణ అందించేందుకు జిల్లా స్థాయీ కమిటి పని చేస్తుందని, జిల్లాలో జనాభా తయారి, సర్వీసు, సెక్టార్ లలో ఉపాధి పోడుతున్నారని తెలిపారు. చిన్న పరిశ్రమల స్తాపన, స్టార్ట్ అప్ కల్చర్, స్టాండప్ ఇండియా, స్టార్ట్ అప్ ఇండియా వంటి వాటిపై అవగాహనా కార్యక్రమాలను జిల్లా స్థాయీ స్కిల్ కమిటి ద్వార చేపట్టాలని తెలిపారు. ఉపాధి అవకాశాలు కల్పించేలా యువతను తాయారు చేయాలనీ అన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగం, ఆర్మీ, బ్యాంకు రిక్రుట్మెంట్ కు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు యువతకు తెలియ జేస్తూ వారు ఉపాధి అవకాశాలు పొందేలా అవసరమైన శిక్షణ అందించేందుకు కార్యాచరణ అమలు చేయాలనీ తెలిపారు. పెద్ద కంపనిల యొక్క ప్రస్తుత డిమాండ్ ప్రకారం యువతకు నైపున్యత ఉండేలా చూడాలని తెలిపారు. ప్రదాన మంత్రి సూర్య రష్మి యోజన పథకం స్వ శక్తి మహిళా సంఘాలు, మెప్మా సంఘాలు ఏర్పాటు చేసుకునేల చర్యలు చేపట్టాలని వీరికి అవసరమైన శిక్షణ తరగతులు నిర్వహించాలని అన్నారు. సమావేశంలో జిల్లా ఉపాది కల్పనా అధికారి షేక్ అబ్దుల్ సుభాన్, ఎస్సి అభివ్రుది అధికారి మల్లేశం, వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, ఎస్టి వెల్ఫేర్ అధికారి కమాలాకర్ రెడ్డి, స్పోర్ట్స్ అధికారి హనుమంత రావు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

## మోడల్ ఎంసెట్,నీట్ పరీక్ష కరపత్రాల ఆవిష్కరణ...




**(చట్టం ప్రతినిధి కామారెడ్డి):** తెలుగు నాడు విద్యార్థి సమైక్య టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఇంటర్ మీడియేట్ పూర్తి చేసుకున్న విద్యార్థుల కోసం ఉచిత నమూనా ఎంసెట్ నీట్ పరీక్షను ఆదివారం ఉదయం 10 గంటల నుండి ఒకటి గంటల వరకు వీఆర్కే అకాడమీలో నిర్వహించడం జరుగుతుందని దానికి సంబంధించిన కరపత్రాలను టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు, ప్రముఖ గణిత శాస్త్ర అధ్యాపకులు జలిగామ శ్రీకాంత్ లు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ విద్యారంగ సమస్యల సాధన కోసం పోరాటాలు చేయడమే కాకుండా, విద్యార్థులకు పోటీ పరీక్షల పట్ల అవగాహనను, భయాన్ని తొలగించడం కోసం నిర్వహించడం జరుగుతుందని,పరీక్ష అనంతరం ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం 100 మినిట్స్ 100 షార్ట్ కట్స్ అనే కార్యక్రమాన్ని గణిత అధ్యాపకులు శ్రీకాంత్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని అన్నారు. ప్రముఖ గణిత శాస్త్ర అధ్యాపకులు జాలిగామ శ్రీకాంత్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షా విధానానికి, ఎంసెట్ ,నీట్ పోటీ పరీక్షల విధానానికి చాలా వ్యత్యాసం ఉంటుందని మంచి ర్యాంకు సాధిస్తేనే మంచి కళాశాలలో ఇంజనీరింగ్ మెడిసిన్ పూర్తి చేసుకునే అవకాశం ఉంటుంది ఈ పరీక్షలు రాయడం ద్వారా విద్యార్థులకు ప్రశ్నాపత్రం పైన అవగాహన ఏర్పడుతుందని అన్నారు. పోటీ పరీక్షల్లో ప్రస్తుతం రాసే వారి సంఖ్య లక్షల్లో ఉందని అందుబాటులో ఉన్న సీట్లు వేలల్లో మాత్రమే ఉన్నాయని,సరియైన ప్రణాళికతో ముందుకు వెళితే విజయాన్ని సాధించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో రవళి సంధ్య ప్రసన్న రజిని వసంత సంతోష ప్రవళిక లు పాల్గొనడం జరిగింది.

## బెట్టింగ్ లకు పాల్పడితే కఠిన చర్యలు : ఎస్పీ కె. నారాయణ రెడ్డి



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** శనివారం నాడు జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులపై సమీక్ష నిర్వహించి, గతంలో నమోదు అయి పెండింగ్ కేసుల వివరాలను పరిశీలించారు. ఇట్టి సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో బెట్టింగ్, జూదం, మరియు ఇతర అక్రమ కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రాధాన్యతతో తీసుకుని త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మహిళలపై జరిగే నేరాలు, పిల్లలపై అఘాయిత్యాలు, మరియు సైబర్ నేరాలకు సంబంధించి వేగంగా దర్యాప్తు జరిపి న్యాయం కల్పించాలన్నారు.రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రమాదాలకు కారణాలు విశ్లేషించి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాల్లో కళాజాత బృందాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఎర్రమట్టి ఇసుక, గుట్కా, PDS బియ్యం అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం అందిన సందర్భంలో వెంటనే దాడులు నిర్వహించి, కేసులు చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రజల్లో సీసీటీవీ కెమెరాలపై అవగాహన కల్పించడానికి, ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. CCTV లు నేరాల నిరోధకతకు ఎంతగానో ఉపయోగపడుతాయి అని ఇట్టి విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని, జిల్లాలో నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్, ఓపెన్ బుజింగ్, మరియు వాహనాల తనిఖీలు నిర్వహించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. EPetty కేసుల పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని, నిత్యం నిఘా పెట్టి నేరాలను తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కేసులలో నిందితులకు త్వరగా శిక్షలు విధింపచేయించేందుకు కోర్ట్ మానిటరింగ్ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న ప్రతి ఒక్క ఫంక్షనల్ వర్టికల్ గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఇట్టి కార్యక్రమం లో జిల్లా వికారాబాద్ డిఎస్‌పి శ్రీనివాస్ రెడ్డి, పరిగి డిఎస్‌పి శ్రీనివాస్, తాండూర్ డిఎస్‌పి బాల కృష్ణ రెడ్డి, డిసిఆర్‌బి డిఎస్‌పి జానయ్య, జిల్లా ఇన్స్పెక్టర్ లు, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐ లు, ఆర్ఐ లు, ఆర్ఎస్ఐ లు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అధికారుల కృషి నిబద్ధతకు ఫలితాలే సేవా పథకాలు




**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** సేవా పతకాలు పొందడం పోలీస్ అధికారుల కృషి, నిబద్ధత, సేవాభావానికి ప్రతీకా అని జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి అన్నారు. శనివారం నాడుజిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి 2024 సంవత్సరంలో సేవా పతకాలు పొందిన పోలీస్ అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సేవా పతకాలు పొందడం పోలీస్ అధికారుల కృషి, నిబద్ధత, మరియు సేవాభావానికి ప్రతీకగా నిలుస్తుందని ప్రశంసించారు. అధికారులు ప్రజలకు అందిస్తున్న సేవలు సామాజిక శాంతి, భద్రతకు ఎంతో సహాయపడతాయని, వారి సేవలు పోలీస్ విభాగానికి గర్వకారణమని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. పతకాలు పొందిన అధికారులను ప్రోత్సహిస్తూ, వారి అనుభవాలను సహచర అధికారులతో పంచుకోవాలని, తద్వారా పోలీస్ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఆయన సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ సేవ పతకాలు వచ్చిన WHC ఎం.నారాయణమ్మ (ఉత్కృష్ట్ సేవ పతాకం), ARHC పి.హన్మి రెడ్డి (సేవ పతాకం), ఏఆర్ హెచ్‌సి ఎం.శ్రీశైలం (సేవ పతాకం), ఎస్ఐ అబ్దుల్ హఫీజ్ (ఉత్తమ సేవ పతాకం), ఏఎస్ఐ ఎం.రాజశేఖర్ (సేవ పతాకం), HC బి.మాణయ్య (అతి ఉత్కృష్ట్ సేవ పతాకం), పిసి హెచ్. శివ కుమార్ (ఉత్కృష్ట్ సేవ పతాకం) అధికారులకు మెమెంటోలు అందజేస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ఏఆర్ డిఎస్‌పి వీరేశ్, అడ్మిన్ ఆర్ఐ దేవిడ్ విజయ్, ఆర్ఐ ఎంటి అంజాత్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## చర్లపల్లి పాఠశాలలో ప్రపంచ నీటి దినోత్సవం



**చట్టం /పరకాల:** హనుమకొండ జిల్లా నడికుడ మండలంలోని చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా శనివారం రోజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ పచ్చని చెట్లతో, పారే నదులతో, అందమైన పక్షులు, అలరించే జంతువులతో, ఎన్నో జీవుల్ని కలిగి వున్న గ్రహం ఈ భూమి. ఈ జీవులన్నిటి మనుగడకు కావలసినది నీరు. అటువంటి నీటిని జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని, ప్రజలకు అవగాహన కలిగించుటకు 1993వ సం॥లో ఐక్యరాజ్యసమితి మార్చి 22ని 'అంతర్జాతీయ జల దినోత్సవం'గా ప్రకటించిందని,భూమి ఏర్పడినప్పుడు ఎంత నీరయితే ఉందో, ఇప్పుడు కూడా అంతే నీరు ఉంది. పెరగడం కాని, తరగడం కాని లేదు. కానీ ప్రపంచ జనాభా నిత్యం పెరుగుతునే ఉంది. అందుకే కోట్లాది మంది నీటి కోసం కటకటలాడుతున్నారు.భూమి మీద ఉన్న నీటిలో 97% ఉప్పునీరు. కేవలం 3% మాత్రమే మంచినీరు. ఈ నీటిని మనం చాలా పొదుపుగా ఉపయోగించుకోవాలని, ప్రపంచంలో భారీయుద్ధాలలో చనిపోయిన వారికన్నా కలుషిత నీరు తాగడం వలన మరణించిన వారి సంఖ్య ఎక్కువని, సంవత్సరానికి 40 లక్షల మంది కలుషిత నీరు తాగి మరణిస్తున్నారని అన్నారు. కాబట్టి, నీటిని పొదుపుగా వాడుట, కలుషితం అవకుండా కాపాడుట మన అందరి యొక్క బాధ్యత అని,సకల చరాచర జీవకోటికి ప్రాణాధారం నీరు, నీరు లేక జీవకోటి మనుగడ లేదని అన్నారు. అనంతరం జల ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కంచరాజు కుమార్ అంగన్వాడీ టీచర్స్ బీముడి లక్ష్మి, నందిపాటి సంధ్యా, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశు మందిరం వార్షికోత్సవంలో బలరాం జాదవ్



**చట్ట, బోథ్ :** ఇచ్చోడ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశు మందిరం 44వ వార్షికోత్సవంలో రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిశు మందిర్ పాఠశాలలో చదువుకున్న ప్రతీ ఒక్క విద్యార్థిలో జాతీయ భావాలు, సేవా భావాలు కలిగి ఉంటాయని, చదువుతో పాటు సంస్కారం, దేశ భక్తి,హిందూ సాంప్రదాయం నేర్పే చదువుల గుడులు శిశుమందిరాలని, ఒకప్పుడు ఇప్పుడు ఎప్పుడు శిశుమందిరాలు జ్ఞానగ్రంథాలని, ఎందరోమంది మహానీయులను తీర్చిదిద్దాయని, వాటిని కాపాడే భాద్యత అందరికి ఉందని అన్నారు.

## పాత కక్షలతో యువకుని పై దాడి... తీవ్ర గాయాలు



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మేట్ పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలో పాత కక్షలతో స్నేహితుల మధ్య గొడవ వల్ల మధు అనే యువకుడికి తీవ్ర గాయాలు ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ శుక్రవారం మధ్యాహ్న సమయంలో పార్టీ చేసుకుందామని స్నేహితులు పిలవడంతో అక్కడికి చేరుకున్నాని మధు అన్నారు. పార్టీ మధ్యలో వెల్లుల్లకే చెందిన స్వామి, అక్షయ్, రిషి, అజయ్ అనే నలుగురు అక్కడికి చేరుకొని పాత కక్షలతో తీవ్రంగా గాయపరిచి ముళ్ల పోదల్లో విసిరివెయడంతో శరీర భాగంమొతం తీవ్ర గాయాలయ్యాయని అన్నారు. కత్తులతో పొడిచి చంపేస్తాం అని బెదిరిస్తూ తీవ్ర గాయాలు చేయడంతో స్పృహ కోల్పోయానని స్నేహితులు వారించిన వారి మాటలు వినలేదని మధు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అనంతరం మేట్ పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని అధికారులు తక్షణమే కేసు నమోదు చేసి తమకు న్యాయం చేయాలని వాడుకుంటున్నానని బాధితుడు ఆవేదన వ్యక్తంచే శాడు.

చటం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
@ChattamTV
ఆదివారం
23.03.2025


# రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

▸ **పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్చందుపట్ల రాజిరెడ్డి**



**(చట్టం /పరకాల):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లో జరిగిన బడ్జెట్ కేటాయింపుల్లో భాగంగా వ్యవసాయ రంగానికి అత్యధికంగా 24, 439 కోట్ల రూపాయలను ,రైతు భరోసాకు 18000 కోట్లను , పశుసంవర్ధక శాఖకు 1674 కోట్లను కేటాయించి రైతులకు మేలు చేసే విధంగా బడ్జెట్ ను కేటాయించటం సంతోషకరం తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర్ రావు,పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు లకి కృతజ్ఞతలు తెలియజేస్తూ. శనివారం పరకాల వ్యవసాయ మార్కెట్ లో జరిగిన సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి అధ్యక్షతన మరియు పాలకవర్గ కమిటీ పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తూ అనంతరం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి , భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు చిత్రపటాలకు పాలభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి అత్యధిక బడ్జెట్లో కేటాయించడం ఎంతో సాహోపేతమైన నిర్ణయం తీసుకోవడం అని రైతును రాజు చేయడమే లక్ష్యంగా ఈ ప్రజా పాలన ప్రభుత్వం నడుచుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్చైర్మన్ మారేపల్లి రవీందర్ ( బుజ్జన్న) డైరెక్టర్స్ బొమ్మకంటి రుద్రమదేవి, నల్లెల్ల కుమారస్వామి, పెండెల కుమారస్వామి, దాసరి బిక్షపతి, బుడిమే రాజయ్య, శానం కుమారస్వామి, వైద్యుల వెంకటరాజు రెడ్డి, భోగం కమల, ఎండి రంజాన్ ,స్వామి రావు, పరకల , నడికూడా శాయంపేట మండలాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థి నాయకుల ఆక్రమ అరెస్ట్ లను ఖండిస్తున్నాం



**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రేవంత్ రెడ్డి ప్రభుత్వం వస్తే ఇందిరమ్మ రాజ్యంలో ఆక్రమ ఆరెస్ట్ లు,నిర్బంధాలు ఉండవు ఆనీ చెప్పి పదే పదే బిఆర్ఎస్ విద్యార్థి నాయకులను అరెస్టులు చేయిస్తున్నా ఈ ప్రభుత్వం తీరును ఖండిస్తున్నాం విద్యార్థి సమస్యలపై పోరాడుతున్న బిఆర్ఎస్వి నాయకులను ఆర్ధరాత్రి ఆరెస్ట్ లు చేయడం బాధాకరం. విద్యార్థి పోరాటాలను పోలీసుల చేత ఆణివేయాలనీ రేవేంత్ రెడ్డి చూస్తున్నారని మండిపడ్డారు. విద్యార్థి ఉద్యమాలను పోరాటాలకు తెలంగాణ ఉద్యమమే నాయకులకు స్పూర్తి ఆనీ అన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని బిఆర్ఎస్వి నాయకులు పేద విద్యార్థుల పక్షాన పోరాడుతున్నారు.
పోతు ఆనీల్ కుమార్ బిఆర్ఎస్వి నాయకులు BRSV నాయకుల అక్రమ అరెస్ట్ లతో మా పోరాటాన్ని ఈ అరెస్టులలో విద్యార్థి వ్యతిరేకత విధానాలపై BRSV చేస్తున్న పోరాటం ఆపలేరు అని పోతు అనిల్ కుమార్ అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ లో ధర్నాలను నిషేధిస్తూ జివో చేయడం ఉద్యామాన్ని లేకుండా చేయాలనీ నిరంకుశంగా వ్యవహరిస్తుందని ఆన్నారు. అధికారంలోకి రావడానికి విద్యార్థులకు, నిరుద్యోగులకు ఎన్నో హమీలను ఇచ్చారనీ వాటి అమలుకు పోరాడుతామని హెచ్చరించారు. నాడు ఉస్మానియా విద్యార్ధి నాయకులను బీరు బిర్యానీ కి ధర్నా చేస్తారని ఆవమానించాడనీ నాడు తెలంగాణ ఉద్యమంలో ఆమరులైన వారిని అవమానించనట్లేననీ ఆనీల్ ఆన్నారు. నీరుద్యోగులు 59 జివో రద్దు చేయాలనీ పోరాడితే హస్టల్ లో పోలీసులను చోరబడి మగాళ్లు విద్యార్థిలను పోలీసులతో కోట్టించరనీ, ఆధికారంలోకి వచ్చిన యాడదిలోనే 2 లక్షల ఉద్యోగాలు జాబ్ క్యాలెండర్ ఆనీ చెప్పి నిరుద్యోగులు మొన్న నోటిఫికేషన్లు వద్దనీ మంత్రులు అంటున్నారని మరొక్కసారి హేళన చేస్తూ నిరుద్యోగులను మోసం చేయడమే ఆనీ అన్నారు. ఆరెస్ట్ చేసిన నాయకులలో తుమ్మల సందీప్,షేక్ పర్వేజ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు నరాల శేఖర్, ముద్రకోళ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సామాజిక అంశంపై అవగాహన కలిగి ఉండాలి

▸ **జిల్లా రెవెన్యూ కలెక్టర్ కిషోర్ కుమార్**



**చట్టం, నిర్మల ప్రతినిధి :** విద్యార్థులంతా పాఠశాల స్థాయి నుంచి సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్ తెలిపారు. శనివారం కలెక్టరేట్లోని తన చాంబర్లో బాలశక్తి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ సందర్శనకు వచ్చిన నిర్మల్ కేజీబీవీ విద్యార్థినులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సామర్థ్యాలు పెంచేందుకు జిల్లాలో ప్రత్యేకంగా బాలశక్తి కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. విద్యార్థులకు కలెక్టర్ కార్యాలయ పనితీరు, రెవెన్యూ అంశాలు, తదితర విషయాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులంతా చరిత్ర, రాజ్యాంగం, జనరల్ నాలెడ్జ్ పై పట్టు సాధిస్తే ప్రభుత్వ ఉద్యోగాలను సులభంగా సాధించవచ్చును అన్నారు. పలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు సమీకృత జిల్లా కార్యాలయాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో అధికారులు సలోమి కరుణ, డాక్టర్ శ్రీనివాస్, కేజీబీవీ విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ లో ఘనంగా ప్రపంచ జల దినోత్సవం




**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా భూగర్భ జల శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమంని శనివారం కడెం మండల కేంద్రంలోని రైతు వేదికలో మార్చి 22 అంతర్జాతీయ జల దినోత్సవం సందర్భంగా మండల రైతులకు, మహిళ సమాఖ్య సభ్యులకు నీటి పొదుపు, నిత్యజీవితంలో నీటి ప్రాముఖ్యత, ఇంకుడు గుంతలు, తదితర అంశాలపై భూగర్భ జల శాఖ అధికారులు అవల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా భూగర్భ జల శాఖ అధికారి పి.శ్రీనివాస బాబు మాట్లాడుతూ, నీరు లేకుంటే మానవ మనుగడ సాధ్యం కాదని, మనుషులకే కాకుండా జీవులన్నింటికీ నీరు చాలా అవసరమని తెలిపారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా నీటిని వృధా చేయకుండా పొదుపు చేయాలన్నారు. ఎన్నో దేశాలు నీరు దొరకక ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని. నీటిని పొదుపు చేయడం ద్వారా భావితరాలకు నీటిని అందించిన వారమవుతామని తెలిపారు. అనంతరం డిఆర్డిఓ విజయలక్ష్మి మాట్లాడుతూ, ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంతను ఏర్పాటు చేసుకోవడం ద్వారా వర్షపు నీరు, నిత్యవసరాలకు వినియోగించిన నీరు ఇంకుడు గుంతలలో ఇంకి భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయి అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఇంకుడు గుంటల నిర్మాణం చేపట్టాలన్నారు. ఆదర్శ రైతులు మల్లేష్, రాజమల్లు, బైరి గంగరాజు లను అధికారులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అరుణ, మండల వ్యవసాయ అధికారి దినేష్, ఉద్యానవన అధికారి స్పందన, ఈజీఎస్ హెచ్ఆర్ సుధాకర్ , మిషన్ భగీరథ ఏఈఈ అభిలాష్, నీటిపారుదల ఏఈఈ విశాల్, మండల పంచాయతీ రాజ్ అధికారి కవిరాజ్, రైతులు, మహిళా సమాఖ్య సంఘ సభ్యులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ పెద్దమ్మ తల్లి బోనాల పండుగ



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పెద్ద బజార్ ముదిరాజ్ సంఘం నందు శనివారం రోజు ఘనంగా శ్రీ పెద్దమ్మ తల్లి బోనాల పండుగను అంగర అంగరంగ వైభవంగా ముదిరాజ్ సంఘం పెద్ద మనుషులు, గౌరవ సభ్యులు, పెద్ద ఎత్తున మహిళా భక్తులచే పెద్ద ఎత్తున బోనాల పండుగను తలపై బోనాలు ఎత్తుకుని పెద్ద బజార్ నుండి ఆలురూ రోడ్డు మీదుగా పెద్దమ్మ తల్లి ఆలయం వరకు బోనాలు ఎత్తుకొని పెద్దమ్మ తల్లి ఆలయం చేరుకుని అమ్మవారికి బోనాలను సమర్పించారు. భక్తులందరికీ అన్న ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సంఘం అధ్యక్షులు బోస్ల సంతోష్, జక్కం శేఖర్, సుంకరి మోనీ, జక్కం భూమన్న, జిన్నా సుమన్, సుంకర శంకర్, గౌరవ కుల సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# పరీక్షలను నిర్వహించడంలో ప్రభుత్వం విఫలం ...



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** పదవ తరగతి పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించలేని కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎమ్మెల్సీ కవిత అన్నారు . ఈ సందర్భంగా ఆమె శనివారం మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు .ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని పరీక్ష పూర్తి కాకముందే ప్రశ్నా పత్రం వాట్సాప్ లో ప్రత్యక్షమవడం, సంస్కృతం ప్రశ్నా పత్రానికి బదులు తెలుగు ప్రశ్నా పత్రం ఇవ్వడం సర్కార్ పనితీరుకు నిదర్శనం అని అన్నారు.విద్యాశాఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వద్ద అట్టి పెట్టుకోవడం వల్లే రాష్ట్రంలో విద్యారంగం విస్మరణకు గురవుతున్నది. తెలిపారు . ప్రభుత్వ తప్పిదాలను ఎత్తిచూపుతున్న వారి పై బూతులు తిట్టడం మానేసి పాలన పై దృష్టి పెట్టి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# పదవ తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఎస్సై వినయ్



**చట్టం, నవీపేట్** : నవీపేట్ మండల కేంద్రంలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాలను నవీపేట్ ఎస్సై వినయ్, ఎమ్మార్వో వెంకటరమణ, ఎం ఈ ఓ అశోక్ శనివారం పరిశీలించారు, ఈ సందర్భంగా ఎస్సై వినయ్ మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు రాయాలని అన్నారు. విద్యార్థులు మాస్కాపింకు పాల్పడవద్దని సూచించారు. పరీక్షల కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎవరు కూడా గుంపులు గుంపులుగా ఉండరాదని అన్నారు. పరీక్షల కేంద్రాల వద్ద ఎవరైనా గుంపులుగా ఉంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**చట్టం /పరకాల:** పరకాల గవర్నమెంట్ హాస్పిటల్, హనుమకొండ జిల్లాలో స్వతంత్ర సమరయోధులు షహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి పురస్కరించుకొని సంవేదన 2లో భాగంగా నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్స్ ఆక్టివిటీస్ (నిఫా), యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల గవర్నమెంట్ హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ గౌతం చౌహాన్, నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే.యాదవ రాజు, సామాజిక వేత్త టీ.వి అశోక్ కుమార్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుంచి దేశాన్ని రక్షించేందుకు ఎన్నో త్యాగాలు చేసిన మహానుభావులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని దేశ సమైక్యత సంస్కృతిక సాంప్రదాయాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే.యాదవ రాజు మాట్లాడుతూ ఈ కార్యక్రమం " గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ " సాధించడం కోసం 1,50,000 యూనిట్ల బ్లడ్ ను కలెక్ట్ చేయడం కోసం అంతర్జాతీయ స్థాయిలో 20 దేశాలలో, భారత్ లో 28 రాష్ట్రాలు, 6 కేంద్రపాలిత ప్రాంతాలు, 800 జిల్లాలలో, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో ఈ రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. పరకాల గవర్నమెంట్ హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ గౌతం చౌహాన్, బ్లడ్ క్యాంపు ఆర్గనైజ్ చేసిన ఆర్గనైజర్స్ బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ), కొత్తకొండ అరుణ్ కుమార్, ఎస్.కె ముస్తఫా ను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా 35 మంది రక్తదానం చేయడం జరిగింది. రక్తదానం చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నము. ఈ కార్యక్రమంలో పరకాల గవర్నమెంట్ హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ గౌతం చౌహాన్, నిఫా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కే.యాదవ రాజు, సామాజిక వేత్త టీ.వి అశోక్ కుమార్, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, విజయ, చంద్రరావు, సాధు ప్రసాద్, కునూరు గణేష్, బండి ప్రశాంత్, ఆనంద్, నరేష్, రాజేష్, రమేష్, సాంబరాజు, సంతోష్, శ్రీకాంత్, ఆనంద్, రాకేష్, వినయ్ కుమార్, రాజేష్, రంజిత్, రాజు, అనిల్, నాగరాజు, సాధు రోహిత్, అమర్నాథ్, సంతోష్, మధుకర్, సంజయ్ కుమార్, శివ సాయి, మడి కొండ సదానందం, మడి కొండ షిండే, ప్రవీణ్, రంజిత్, బండి శ్రీధర్, అన్వేష్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రోజా, ప్రమీల, ప్రశాంత్, సుమలత, రమేష్ విష్ణు, రక్తదాతలు పాల్గొనడం జరిగింది.

# మిషన్ వాత్సల్య పథకానికి అర్హుల జాబితా సిద్ధం చేయాలి



▸ **హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**చట్టం /హనుమకొండ:** మిషన్ వాత్సల్య పథకానికి అర్హులైన వారి జాబితాను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మిషన్ వాత్సల్య పథకం అర్హుల ఎంపిక పై జిల్లాస్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ జిల్లాలో రెండు వందల పదహారు మంది లబ్దిదారులను ఎంపిక చేసినట్లు కలెక్టర్ కు తెలియజేశారు. జిల్లాలో మిషన్ వాత్సల్య పథకానికి 7 కేటగిరీలలో ఎంపికచేసామని, ఎంపిక ప్రక్రియ గ్రామ స్థాయిలో అంగన్వాడీ టీచర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ప్రాజెక్ట్ స్థాయిలో ఐసిడిఎస్ సిడిపిఓ సూక్ష్మ పరిశీలన, సామాజిక దర్యాప్తు నివేదిక అనంతరం నివేదికను, సంబంధిత అర్హులను బాలల సంక్షేమ సమితి ముందు ప్రవేశపెట్టి, జిల్లా స్థాయి స్పాన్సర్షిప్ కమిటీ ఆమోదించగా అర్హులను ఎంపిక చేశామని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మిషన్ వాత్సల్య పథకానికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారిని గుర్తించి ఈ పథకానికి ఎంపిక చేయాలన్నారు. ఎంపిక చేసే జాబితాలో తల్లితండ్రులు లేని బాలబాలికలకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న తల్లిదండ్రులు, తల్లి లేదా తండ్రి ఇరువురు వదిలేయగా సంరక్షకుల వద్ద ఆశ్రయం పొందుతున్న వారికి,వితంతు మహిళలు, రక్షణ సంరక్షణ విద్యా వైద్య పోషకాహార అవసరతలు ఉన్న బాల బాలికలను గుర్తించి అర్హులుగా ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, బాలల సంక్షేమ సమితి ఛైర్పర్సన్ అన్నమనేని అనిల్ చందర్ రావు, సీడీపీఓలు ఎం విశ్వజ, కె స్వాతి, స్వరూప, బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సిహెచ్. అవంతి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఇన్చార్జి ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్, ఎఫ్ఎంఎంఎస్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎర్ర శ్రీకాంత్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం మౌనిక, శిశు గృహ ఇన్చార్జి మేనేజర్ ఏ మాధవి, సోషల్ వర్కర్లు ఎం. శ్రీనివాసులు,జి సునీత,ఎస్ చైతన్య,ఓఆర్డబ్ల్యూ పి విజయ్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కొండగట్టులో చిన్నహనుమాన్ జయంతి బ్రహోత్సవాలు




**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి చిన్న హనుమాన్ జయంతి బ్రహ్మోత్సవాల సందర్భంగా తేదీ 11 04 2025 నుండి 13 04 2025 వరకు జరిగే చిన్న హనుమాన్ జయంతి ఏర్పాట్లను జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ స్వయంగా ఉన్నాతాధికారులతో కలిసి భక్తులు స్నానమాచారించే పరిసరాలను పరిశీలించి రివ్యూ మీటింగ్ ఏర్పాట్లను సంబంధిత ఉన్నత అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

# ప్రతీ పిల్లవాడు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవలను ఉపయోగించుకోవాలి..



**చట్ట, బోథ్:** బోథ్ మండల కేంద్రంలో గల నాగభూషణం హై స్కూల్ లో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసారు . ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ మాట్లాడుతూ... పిల్లలు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవలను వినియోగించుకోవాలని వారి హక్కులకు ఎటువంటి భంగం కలిగిన ఈ 1098 నెంబర్ కి కాల్ చేసి వాటి సేవలు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త జక్కుల వెంకటేష్ మాట్లాడుతూ ఈ పిల్లందరూ సామాజిక అంశాల పట్ల అవగాహన పెంచుకొని పిల్లలు జాగరూకతతో ఉండాలని ప్రతీ ఒక్కరూ బాగా చదివి మంచి పేరు తెచ్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కిషోర్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి లక్షణములు మరియు జాగ్రత్తల పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



**చట్టం /హనుమకొండ:** మార్చి 24, ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా కాజీపేట్ లోని డీజిల్ లోకో షెడ్ లో క్షయ వ్యాధి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. లోకో షెడ్ లో పని చేస్తున్న దాదాపు 400 మంది సిబ్బంది ఈ సదస్సుకు హాజరు అయ్యారు. ఈ సదస్సులో టిబి నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ టిబి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఇందు కోసం ప్రతి ఒక్కరు క్షయ వ్యాధి పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఎవరికైనా రెండు వారాల కు మించి దగ్గు, జ్వరం రావడం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం లాంటి లక్షణాలు ఉంటే దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, పట్టణ ఆరోగ్య కేంద్రం కు వెళ్ళి తెమడ పరీక్ష చేయించుకోవాలని, ఒకవేళ వ్యాధి నిర్ధారణ జరిగితే ఉచితంగా మందులు ఇవ్వడంతో పాటు నిక్షయ్ పోషణ యోజన ద్వారా మంచి పోషకాహారం తీసుకోవడానికి పోషణార్థం ప్రతినెల 1000 రూపాయలు చొప్పున ఆరు నెలలు వారి యొక్క బ్యాంకు ఖాతాలోనే నేరుగా జమ చేయడం జరుగుతుందన్నారు. ఎలాంటి అశ్రద్ధ చేయకుండా మందులు వాడినట్లైతే పూర్తిగా నయం అవుతుందన్నారు. కార్యక్రమంలో రైల్వే వైద్య అధికారి డాక్టర్ ధీరజ్ కుమార్, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి వివిధ అంశాలపై అవగాహన కలిగించారు. ఈ సదస్సులో సీనియర్ డి ఎం ఈ డీజిల్ లోకో షెడ్ ఎన్ వి వెంకట కుమార్, డాక్టర్ ధీరజ్ కుమార్, సోమిడి వైద్య అధికారి డాక్టర్ అనిత, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, జిల్లా క్షయ వ్యాధి సమన్వయ అధికారి సుష్మ , టీబి కోఆర్డినేటర్ పి కిరణ్ కుమార్ మరియు డిపిపిఎం డి నగేష్,సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ టీ విజయ్ టీబి హెచ్ వి లు సునీత, అంజమ్మ, సిఓ జ్యోతి పాల్గొనడం జరిగింది.

# అధిక ఉష్ణోగ్రతలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కలెక్టర్ అభినవ్ అభిలాష**



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** అధిక ఉష్ణోగ్రతల కారణంగా జిల్లాలోని మారుమూల ప్రాంతాల ప్రజల సహాయార్థం ప్రతి సోమవారం టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేసవి కాలం అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో 24.03.2025 నుండి ప్రతీ సోమవారం ప్రజలు ప్రజావాణి కార్యక్రమానికి తమ అర్జీలను సమర్పించేందుకు వీలుగా ఉదయం 10:30 నుంచి 11 గంటల వరకు టెలి ఫోన్ ప్రజావాణి నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా ప్రజలు తమ ఇంటి వద్ద నుంచే 91005 77132 ఫోన్ నంబర్ ను సంప్రదించడం ద్వారా నేరుగా తమ సమస్యలను తెలిపి, దరఖాస్తులను వాట్సప్ ద్వారా పంపవచ్చన్నారు. టెలిఫోన్ ప్రజావాణి ద్వారా స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి, ఆన్ లైన్ లో నమోదు చేసి పరిష్కరిస్తామని తెలిపారు. అలాగే 11:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు యధావిధిగా సాధారణ ప్రజావాణి కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని దూర ప్రాంత ప్రజలు టెలిఫోన్ ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# సోన్ మండల నూతన సిఐ కి ఘన సన్మానం




**చట్టం, సోన్ :** నూతనంగా సోన్ సర్కిల్ సిఐగా నియమితులైన గోవర్ధన్ రెడ్డిని నిర్మల్ జిల్లా ట్రస్మ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సోన్ సర్కిల్ పరిధిలో శాంతిభద్రతలు కాపాడడంలో విజయవంతం కావాలని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తీర్చాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సోన్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేకర్ ప్రసాద్ పాల్గొన్నారు .

# జర పైలం చిన్న అన్నా

- ఎంపీ అరవింద్ పేరును ఉచ్చరించే స్థాయి ఏబీ శ్రీనివాస్ చిన్నకు లేదు
- ఇంకోసారి మాట్లాడితే ఆర్మూర్ లో తిరగనివ్వం
- ఎంపీ గురించి మాట్లాడితే నాలుక చీరేస్తం. బిజెపి నాయకులు




**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో శనివారం రోజు భారతీయ జనతా పార్టీ ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు మందుల బాలు, అధ్యక్షతన పాత్రికేయల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కంచేటి గంగాధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జీ వీ నరసింహారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్, ఆర్మూర్ అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు లు మాట్లాడుతూ, నిన్నటి రోజున కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఏ బి శ్రీనివాస్ అలియాస్ చిన్న మాట్లాడిన మాటలను ఖండిచారు. ఏ బి శ్రీనివాస్ అలియాస్ చిన్న ఒక రాజకీయ వ్యభిచారి అన్నారు. సంవత్సరానికి ఒకసారి ఆర్మూర్ కి వచ్చి ప్రెస్ మీట్ లు పెట్టడం తప్ప ఏమీ తెలవదని విమర్శించారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి దగ్గర మెప్పులు పొందడానికి మాత్రమే ప్రెస్ మీట్ లు పెట్టి మాట్లాడతాడని విమర్శించారు. ఎంపీ ధర్మపురి అరవింద్, సుదర్శన్ రెడ్డి, పై మాట్లాడిన మాటలు ప్రతి ఒక్కటి నిజమని ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీ షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని చెప్పిన మాటలు మోస పూరితమని స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. ప్రైవేట్ స్థలాన్ని గవర్నమెంట్ నవోదయ విద్యాలయానికి కేటాయించినప్పుడే అసలు రైతులపై ఉన్నటువంటి చిత్తశుద్ధి ఏంటో అర్థమైందన్నారు. సుదర్శన్ రెడ్డి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. సుదర్శన్ రెడ్డి విజన్ లేని నాయకుడని ఆయన మంత్రిగా ఉన్నప్పటి నుండి ఇప్పటివరకు నిజామాబాద్ కు ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. బోధన్ ప్రాంతం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని విమర్శించారు. ఎంపీ అరవింద్, ఆకాశం ఆకాశం పై ఉమ్మేస్తే మీ మీదే పడతదని అన్నారు. ఏ బి చిన్న హైదరాబాదులో నీ వ్యవహారం ఏంటో నువ్వేంటో ప్రతి పార్టీకి తెలుసునని విమర్శించారు. ఎంపి అరవింద్ పేరు ఉచ్చరించే స్థాయి కూడా నీది కాదని ఖబర్దార్ ఏ బి చిన్న ఇంకోసారి ఎంపి పై మాట్లాడితే ఆర్మూర్ లో తిరగనివ్వమని హెచ్చరించారు. మచ్చలేని నాయకుడు మా ఎంపీ అరవింద్, అన్న మాట ఇచ్చి మడమ తిప్పకుండా పసుపు బోర్డ్ తెచ్చిన నాయకుడు అలాంటి నాయకుడి పై మాట్లాడితే నాలుక చీరేస్తామంటూ హెచ్చరించారు. అలాగే స్వర్గీయులు ధర్మపురి శీనన్న, మరణాన్ని కూడా రాజకీయం చేస్తూ మాట్లాడుతున్నటువంటి ఏ బి చిన్న ఖబర్దార్ అన్నారు. శీనన్న రెండుసార్లు పిసిసి అధ్యక్షుడిగా ఉండి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి చేసిన కృషి కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలుసు అన్నారు. కాంగ్రెస్ పార్టీ శీనన్నకు రుణపడి ఉండాలి శీనన్నకు అధికార లాంఛనాలతో అంతక్రియలు చేశామని పదేపదే హేళన చేయడం రాజకీయం చేయడం మంచిది కాదన్నారు. ఆర్మూర్ ప్రజలు నిన్ను నీ పార్టీని తరిమికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయి అన్నారు. ఏ బి చిన్న నీ రాజకీయం చిట్టెలుక, నీ ఆకారం ఏనుగుంత. కానీ నీ వ్యవహారం మేక లాంటిది ఖబర్దార్ ఏ బి చిన్న ఇదే చివరి హెచ్చరిక నీకు అన్నారు. దొర దొర బిడ్డను కూడా ఓడ కొట్టిన ఏకైక నాయకుడు మా ఎంపీ అరవింద్ అన్నారు. నీకు కానీ నీ నాయకుడు సుదర్శన్ రెడ్డి, కానీ ఎంపీ అరవింద్ గురించి మాట్లాడే స్థాయి మీకు లేదు అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పాన్ శీను, పెంటయ్య, విజయ్ ఆనంద్, ఆర్య రాజేశ్వర్, షికారి శీను,గుగులోత్ తిరుపతి నాయక్, ఉదయ్ గౌడ్, కలిగోట ప్రశాంత్, సాయినాథ్, ప్రసన్న గౌడ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణా నిరోధికతపై వివోఏ లతో సమావేశం



**చట్టం భీంగల్ :** మానవ అక్రమ రవాణాను అరికట్టడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ నిజామాబాద్ డిపిఎం సాయిలు శనివారం భీంగల్ మండల సమైక్య కార్యాలయంలో మానవ అక్రమ రవాణా నిరోధికతపై గ్రామ సంఘం అధ్యక్షులు వివోఏ లతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. డిపిఎం సాయిలు మాట్లాడుతూ:ఏ పని చేతకాని వారు సులభంగా డబ్బు సంపాదించారన్న దురాచారాల వల్ల మానవ అక్రమ రవాణాకు ప్రయత్నిస్తున్న అన్నారు . దీనిపై మహిళలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు ముఖ్యంగా ఆడపిల్లల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ,. వారు రోజువారి దినచర్యకు ఎప్పటికప్పుడు గమనించాలని మహిళలకు సూచించారు. మానవ అక్రమ రవాణా ద్వారా లైంగిక దోపిడీ అవయవ దోపిడీ ల పట్ల మహిళలకు చైతన్యం చేయాలని కోరారు. గ్రామ సంఘం అధ్యక్షులు గ్రామాలలో ప్రతి సంఘం సమావేశంలో ఈ అంశాన్ని మహిళలకు అవగాహన కల్పించాలని తెలిపారు. సైబర్ ఆధారిత అక్రమ రవాణా లైంగిక వేధింపులు రవాణా చట్టాలపై అవగాహన ,. సైబర్ నేరాలు పోక్సో చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ అధికారులు కుంట శ్రీనివాస్, పురస్తు నరేష్, గంగ సాయిలు, రఘు, భాస్కర్, గంగాధర్, సుమలత, గంగా లలిత, గణేష్, ముత్యం, అరుణ, మహిళా సంఘాల అధ్యక్షురాలు వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

## బినోల పిఏసిఎస్ ఆధ్వర్యంలో 63వ మహాజనసభ



**చట్టం నవీపేట్ :** నవీపేట్ మండలం వినుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు మగ్గరి హనుమాండ్లు ఆధ్వర్యంలో 63వ మహాజనసభను శనివారం నిర్వహించారు. ఈ సభలో సంఘం సీఈఓ రమేష్ సంఘం యొక్క లావాదేవీలను, లాభనష్టాలను రైతులకు చదివి వినిపించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మగ్గని హనుమాన్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ప్రవేశ పెట్టిన రైతు రుణమాఫీని అర్హులైన రైతులందరికీ పూర్తిస్థాయిలో రైతులకు ఖాతాలో జమ చేయాలని సభ దృష్టికి రైతులు తీసుకొచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ మహాజనసభలో సంఘం యొక్క లావాదేవీలు ఆమోదించడంతోపాటు పలు తీర్మానాలను ప్రవేశ పెట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ ఆషాముద్దీన్, పాలకవర్గ సభ్యులు అంజా గౌడ్, విజయ్, ప్రదీప్ రావు, బాలు చందర్, కాసర్ల లక్ష్మి, సంపూర్ణ మరియు సంఘం సిబ్బంది వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసంలో 59000 నష్టపోయిన గృహిణి...

**చట్టం, సిద్దిపేట (దుబ్బాక) :** ఇంటిదగ్గర పార్ట్ టైం జాబ్ పేరుతో సైబర్ మోసానికి గురైన గృహిణి 59 వేలు నష్టపోయిన ఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలో ఇటీవల జరగగా, శనివారం కేసు నమోదు చేసినట్లు దుబ్బాక ఎస్సై గంగరాజు తెలిపారు. దుబ్బాక పట్టణానికి చెందిన ఒక గృహిణి, కుటుంబంతో కలిసి నివసిస్తుంది. గత సంవత్సరం డిసెంబర్ 29న తన ఇన్స్టాగ్రామ్ లో పార్ట్ టైం జాబ్ పేరుతో వచ్చిన ఒక లింకును ఓపెన్ చేసి, మీషో ప్రొడక్ట్స్ వీడియో చూసి లైక్ చేస్తే డబ్బులు వస్తాయి అనే పేరుతో సైబర్ నేరగాళ్లు ఆమె ఆమెను సంప్రదించి, వివిధ టాస్కులు ఇచ్చారు. వివిధ టాస్కులు పూర్తిచేసిన ఆమెకు పెడుతున్న పెట్టుబడి కంటే ఎక్కువ డబ్బులను సైబర్ నేరగాళ్లు ఆమె ఖాతాల్లోకి పంపిస్తూ వచ్చారు. దీంతో వివిధ టాస్కులను పూర్తి చేస్తూ, విడతలవారీగా వారి ఖాతాల్లో ఆమె 59 వేల రూపాయలు జమ చేసింది. మరికొంత డబ్బును పంపాలని సైబర్ నేరగాళ్లు కోరడంతో, మోసపోయానని గ్రహించి, దుబ్బాక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా శనివారం కేసు నమోదు చేశారు. సైబర్ నేరగాళ్లకు పంపిన ఖాతాలోని డబ్బుల్లో 7,129 నగదును అధికారులు ఫ్రీజ్ చేశారు. ఈ సందర్భంగా దుబ్బాక ఎస్సై గంగరాజు మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలందరూ, పార్ట్ టైం జాబ్ పేరుతో, తక్కువ కాలంలో ఎక్కువ డబ్బులను సంపాదించాలని ఆశతో అత్యాశకు పోయి డబ్బులు పోగొట్టుకోవద్దని హెచ్చరించారు.

## జగన్మాత అక్కమాదేవి తోట్టేల కార్యక్రమం



**చట్టం నారాయఖేడ్:** పూజ్య శ్రీ డాక్టర్ బసవలింగ అవధూత మహారాజ్ మల్లయ్య గిరి దెగల్ మాడి పీఠాధిపతి సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం చిల్లపల్లి &కుప్పనగర్ వారి అధ్యర్యంలో కర్ణాటక రాష్టం చించొలి తాలూకా దెగల్ మాడి ఆశ్రమంలో 13 వ జాతర మహోత్సవం నిర్వహించడం జరిగింది. అక్కమాదేవి తోట్టేలా కార్యక్రమం పూజ్య శ్రీ డాక్టర్ బసవలింగ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సప్తహ కార్యక్రమానికి వివిధ సద్గురులు సత్పురుషులు ముఖ్య అతిధులు హాజరయ్యారు. వారందరికీ చిరు సన్మాన కార్యక్రమం చేసారు. భక్తులందరికి మహా అన్నదాన వితరణ అప్ప వారి స్వయంబుగా తన సహస్తహస్తములచే చేయటం జరిగింది. భక్తులకు ఉద్దేశించి పూజ్యశ్రీ డాక్టర్ బసవలింగ అవధూత మహారాజ్ మాట్లాడుతూ... భక్తి భావంతో ఇంత దూరం వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని భక్తులకు అన్నారు. మొదట తల్లితండ్రులకు గౌరవం ఇవ్వండి. మీరు తల్లితండ్రుల సేవ చేస్తే ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో ఉంటారు. మీ స్నేహితులతో ఉండి చెడు అలవాట్లకు బానిసలుగా మారకండి. మత్తు పనియాలకు అలవాటు పడి మీ జీవితాలు నాశనం చేసుకోకండి. తల్లితండ్రులకు అన్నం పెట్టండి. మీ జీవితంలో సాధు సత్పురుషుల దర్శనం చేసుకోండి. అన్నదముల వాలే ఉండండి అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కర్ణాటక మహారాష్ట్ర రాష్ట్రాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓల్డ్ అల్వాల్ లోని కిడ్జీ స్కూల్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ వేడుకలు

- పట్టా సర్టిఫికేట్ అందుకున్న మాష్టర్ పి. రియాన్ష్ నాథ్ గౌడ్
- హర్షం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు పి.కైలాష్ నాథ్ గౌడ్ - అఖిల




**చట్టం న్యూస్ మెదక్ ప్రతినిధి :** హైద్రాబాద్ ఓల్డ్ అల్వాల్ లోని కిడ్జీ స్కూల్ లో ఆ పాఠశాల యాజమాన్యం ఘనంగా ఎంగ్రాడ్యుయేషన్ వేడుకలు నిర్వహించారు. యు.కే.జీ పూర్తి చేసి వందకు వంద శాతం మార్కులు సాధించి మొదటి ర్యాంక్ సాధించిన మాష్టర్ పి. రియాన్ష్ నాథ్ గౌడ్ కు కిడ్జి స్కూల్ యాజమాన్యం శనివారం ఉదయం ఆ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో పట్టా సర్టిఫికేట్ అందజేసిన ఘనంగా సన్మానించి సత్కరించారు. యూకేజి కి చెందిన మాష్టర్ పి. రియాన్ష్ నాథ్ స్కూల్ టాపర్ గా నిలిచి వందకు వందశాతం మార్కులు సాధించి తమ పేరు ప్రఖ్యాతులు పెంచిన మాష్టర్ రియాన్షు నాథ్ గౌడ్ ను తాతయ్య పి.ప్రతాప్ గౌడ్, పాటి పి.విజయలక్ష్మి లు అభినందించి, దీవించారు. అలాగే తల్లిదండ్రులు పి.కైలాష్ నాథ్ గౌడ్ అఖిల లు కలిసి తమ కుమారుడు మాష్టర్ రియాన్షు నాథ్ గౌడ్ ను హృదాయలకు హత్తుకొని ఆనందంతో ఉబ్బి తబ్బిబయ్యారు. అలాగే అమ్మమ్మ సి.అర్.సరస్వతి తాతయ్య లయన్ డాక్టర్ జానకిరామ్ సి ఆర్ మాట్లాడుతూ పువ్వు పుట్టగానే పరిమళించును అనే విధంగా మాష్టర్ రియాన్షు నాథ్ తన చిన్న నాటి నుండే బుడిబుడి నడకల బుజ్జి బాబులా చిట్టి చిట్టి చిలక పలుకులు పలుకుతూ నర్సరీ, ఎల్.కేజీ, యుకేజీ లోనే మాటలు చూడతరమా అన్నట్లు చిచ్చర పిడుగు లా ముద్దు ముద్దు మాటలతో అలరించే రియాన్షునాథ్ మాటలే కాకుండా చేతల రూపంలో నేడు క్లాస్ ఫస్ట్ రావడం వెనుక తల్లి దండ్రుల కృషి ఘననీయమని కొనియాడారు. గ్రాడ్యుయేషన్ వేడుకలు కిడ్జు స్కూల్ విద్యాసంస్థలో మాష్టర్ రియాన్షు తమ యుకేజీ చదువులను విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా లాంఛనమైన అంతకోత్సవ వేడుక నిర్వహించి పట్టా సర్టిఫికెట్ ను అందజేయడం ప్రోత్సాహకంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ గ్రాడ్యుయేషన్ వేడుక "స్నాతకోత్సవం" లో సన్మానించడం గొప్ప గుర్తింపుగా చీర కాలం జ్ఞాపకం ఉంటుందని అన్నారు. గ్రాడ్యుయేషన్ వేడుక విద్యార్థి మాష్టర్ రియాన్షు జీవితంలో ఒక ముఖ్యమైన సంఘటన, ఇది అకడమిక్ కెరీర్ ను సూచిస్తుంది అని అన్నారు. గ్రాడ్యుయేషన్ వేడుకను జరుపుకోవడం ద్వారా రియాన్షు నాథ్ కృషిని, అంకితభావానిని గుర్తించి, వారి భవిష్యత్తులో నిరంతరం సాధన చేసి ప్రతి సంవత్సరం అందుకోవాలని ఆశిస్తూ, ఆకాంక్షిస్తూ రియాన్షునాథ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. మాష్టర్ రియాన్షు అత్యంత ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి మాష్టర్ రియాన్షునాథ్ ను కిడ్జ్ స్కూల్ ప్రిన్సిపాల్, టీచర్లు అభినందించారు. రియాన్షునాథ్ ఫ్రెండ్స్, క్లాస్ మెంట్స్ సైతం విషెష్ తెలిపి శుభాభినందనలు తెలియజేశారు.

## పొలం కోతకు వచ్చిన తర్వాతే యంత్రాలు వినియోగించాలి




**చట్టం, మెదక్ ప్రతినిధి :** పొలం పూర్తి కోత దశకు వచ్చిన తర్వాతనే యంత్రాలు వినియోగించి పంట కోయించాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లో సమావేశ హాల్లో వివిధ శాఖల అధికారులతో కలిసి హార్వెస్టర్ వాహనాల యజమానులతో ఏసంగి వరి కోతలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ప్రస్తుతం వరి కోతలు సాగుతున్నందున హార్వెస్టర్ యజమానులు బ్లోయర్ ఆన్ లో ఉండాలని, 1820 మధ్యలో ఆర్పియం ఉండాలని, A2B1 గేర్ మధ్యలో నడవాలని, సూచించారు పంట పూర్తిగా కోతకు వచ్చిన తర్వాత కోయడం ద్వారా తేమశాతం, తాలు, గడ్డి లేకుండా నాణ్యమైన పంట వచ్చే అవకాశం ఉందని, రైతు నేస్తం ద్వారా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, వ్యవసాయ శాఖ అధికారులు ప్రతి కొనుగోలు కేంద్రానికి వెళ్లి రైతులకు తగు సూచనలు ఇవ్వాలని సూచించారు. రైతులు ధాన్యం శుభ్రపరిచిన తర్వాతే కొనుగోలు కేంద్రాలకు తీసుకువెళ్లాలని చెప్పారు.. జిల్లాలో 496 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అధికారులు సమన్వయంతో వ్యవహరించి కొనుగోలు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.

## పాఠశాలల మరమ్మతుకు ప్రతిపాదనలు పంపండి



**చట్టం న్యూస్ మెదక్, ప్రతినిధి :** జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ పాఠశాలల్లో పాఠశాలలు పునః ప్రారంభనాటికి అత్యవసర మరమత్తులపై ప్రతిపాదన సిద్ధం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ లో అన్ని ప్రభుత్వ పాఠశాలల సంక్షేమ శాఖల జిల్లా అధికారులతో పాఠశాలలు పునః ప్రారంభనానికి అత్యవసరం మరమ్మతులపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖను బలోపేతం చేసే దిశగా నాణ్యమైన గుణాత్మక విద్య అందించే దిశగా కార్పొరేట్ స్థాయిలో అన్ని వసతులు కల్పిస్తుందని జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో అవసరమైన అత్యవసర మరమ్మతులు ప్రతిపాదన సిద్ధం చేసి పగడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు. అత్యవసర మరమత్తులలో మరుగుదొడ్లకు ప్రాధాన్యత ఇవ్వాలని, తాగునీరు సమస్య పై దృష్టి సారించాలని, రూఫ్ లీకేజీ, ప్లంబింగ్, డోర్స్ ,విండోస్ మరమ్మత్తులు చేయించాలన్నారు. అద్దె ప్రాతిపదికన నడుస్తున్న సంక్షేమ పాఠశాలలు వసతి గృహాల బిల్డింగ్స్ ఓనర్ తో మాట్లాడి మరమ్మతులు, మరుగుదొడ్లు, పూర్తి చేసి. విద్యార్థులకు ఉపయోగం లోకి తీసుకురావాలన్నారు. వసతి గృహాలు, పాఠశాలల్లో సమస్యలు ఉంటే వెంటనే సంబంధిత సీనియర్ అధికారికి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సంక్షేమ అధికారి జమ్లా నాయక్, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, ఎస్సీ సంక్షేమ అధికారి చంద్రకళ, బీసీ సంక్షేమ అధికారి జగదీష్, సంబంధిత గురుకులాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపైనే మురుగు..పట్టించుకునేవారే కరువు..



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** ఎల్లారెడ్డి పట్టణంలో రోడ్డు విస్తరణ పనులతో డ్రైనేజీలు ధ్వంసమయ్యాయి. దీంతో డ్రెయినేజీల్లో నుంచి మురుగు నీరు రోడ్డుపై పారుతోంది. ఫలితం గా వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నా రు. పట్టణంలోని ప్రధాన రహదారి విస్తరణ పనులు చేపడుతుండగా పలు చోట్ల డ్రెయినేజీలను తవ్వేశారు. మురికి నీరు రోడ్డుపైనే పారుతోంది. స్థానిక ఫైర్ స్టేషన్ ఎదురుగా, దేవి హాస్పిటల్ ముందు డ్రెయినేజీ పైప్ లైన్లు ధ్వంసం కావడంతో మురుగు నీరు రోడ్డుపై చేరి దుర్గంధం వస్తోంది. రోడ్డుకు ఇరు వైపులా ఉన్న చిరు వ్యాపారులు గిరాకీ లేక ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి డ్రెయినేజీ నీరు వెళ్లేలా తాత్కాలిక ఏర్పాట్లు చేయాలని పలువురు కోరుతున్నారు.

## ఇఫ్తార్ విందు కు ఏర్పాట్లు పూర్తి చేసిన ప్రభుత్వం ...

**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** మార్చి 25న ఎల్బీ స్టేడియంలో ప్రభుత్వం నిర్వహించనున్న ముఖ్యమంత్రి దావత్ఎఇఫ్తార్ విందు ఏర్పాట్లను, ఈద్‌ఉల్‌ఫితర్ వేడుకలకు సంబంధించిన ఇతర ఏర్పాట్లను శనివారం అసెంబ్లీ సమావేశ మందిరంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ తో కలిసి ఇఫ్తార్ విందు ఏర్పాట్ల గురించి సమీక్షించారు.

## తొనిగండ్ల ఫారెస్ట్ బ్రిడ్జి కండిషన్

- పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్



**చట్టం మెదక్ ప్రతినిధి:** శనివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా రామాయంపేట మండలం తొనిగండ్ల గ్రామ శివారు మెదక్ TO సిద్దిపేట N.H 765 DG 12 కిలో మీటర్ల బ్రిడ్జిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని పటిష్టంగా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా తాత్కాలిక రోడ్డు త్వరగా ఏర్పాటు చేయాలని ఆదికారులను ఆదేశించిరు. అదే విదంగా కొత్తగా నిర్మించబోయే బ్రిడ్జ్ కు సద్యమైనంత త్వరగా అన్నీ అనుమతులు తెచ్చుకొని అతి వేగంగా వర్షాకాలం రాకముందే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గన్‌మెన్లకు వసతి కల్పించాలి..



**(చట్టం కామారెడ్డి ప్రతినిధి):** ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల డ్రైవర్లు, గన్‌మెన్లకు అసెంబ్లీ ఆవరణలో వసతులు కల్పించాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి కోరారు. శనివారం స్పీకర్, శాసన సభ వ్యవహారాల మంత్రిని కలిసి విన్నవించారు. రాష్ట్రంలో 119 మంది ఎమ్మెల్యేలు, 40 మంది ఎమ్మెల్సీలు అసెంబ్లీ, శాసన మండలి సమావేశాలకు హాజరవుతున్నారని, వారి వెంట డ్రైవర్లు, గన్‌మెన్లు కూడా ఉంటారన్నారు. వారికి వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం ఈ విషయమై ఆలోచన చేయాలన్నారు.

## మాజీ కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు



**చట్టం కరీంనగర్ ప్రతినిధి :** కరీంనగర్ పట్టణంలోని 5వ వార్డు మాజీ కార్పొరేటర్. కంసాల శ్రీనివాస్ కు ఆయన మిత్రులు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కల్వల ఆనంద్ ఆధ్వర్యంలో కంసాల శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టూ వీలర్ మోటార్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాపన్న. మాజీ కార్పొరేటర్ లింగంపల్లి శ్రీనివాస్. బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కల్లేపల్లి రాజేందర్. చందర్ . ఓదెలు. గంగారం తదితరులు పాల్గొన్నారు.


## ప్రైవేట్ స్త్రీ వైద్య నిపుణులతో డిఎం అండ్ హెచ్ఓ సమావేశం




**చట్టం రామగుండం:** జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో జిల్లాలో మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్ 1971 ప్రకారం అనుమతి పొందిన (అక్రీడేషన్ ) ప్రైవేట్ హాస్పిటల్స్ యొక్క స్త్రీ వైద్య నిపుణులకు సమీక్ష సమావేశంను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి నిర్వహించారు. జిల్లాలో 12 ఆసుపత్రులకు మాత్రమే అనుమతి ఉన్నది. అందులో ఒకటి ఈ మధ్యనే సీజ్ చేశారు. ఈ చట్ట ప్రకారం కొన్ని ప్రత్యేక పరిస్థితులలో మాత్రమే గర్భస్రావం చేయుటకు అనుమతి ఇచ్చారు. గర్భవతి ప్రాణంకు ప్రమాదం అయినప్పుడు, గర్భవతికి మానసిక మరియు శారీరక ఆరోగ్యం కు హాని ఉన్నప్పుడు, అంగవైకల్యం గల బిడ్డ పుట్టే అవకాశం ఉన్నప్పుడు, బలత్కారానికి గురి అయి, గర్భం దాల్చినచో, కుటుంబ నియంత్రణ పద్ధతులు ఫెయిల్ అయినప్పుడు మాత్రమే గర్భస్రావం చేయుటకు అనుమతి కలదు. ఈ ఆసుపత్రులు తగిన రికార్డ్స్, రిపోర్ట్స్ నిర్వహణ చేయాలి. గర్భస్రావం పొందిన మహిళ యొక్క వివరాలను బహిర్గతం చేయరాదు. మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్ట్ ( అమెండ్ మెంట్ ) 2021 ప్రకారం గర్భస్రావాలు చేయుటకు గర్భకాలంను 20 వారాల నుండి 24 వారాల వరకు పెంచారు కానీ ఇద్దరు స్త్రీ వైద్య నిపుణుల అనుమతి (కాన్సెంట్ ) ఉండాలి అని అన్నారు. ఈ చట్టం ప్రకారం వివాహం అయిన వారికి, కాని వారికి కూడా గర్భస్రావం చేయవచ్చు కాని మేజర్ అయి వుండాలి. మహిళ మైనర్ లేదా మానసిక స్థితి సరిగా లేనపుడు గార్డియన్ ల యొక్క అనుమతి తీసుకోవాలి. పై కారణాలు కాకుండా మరియు గర్భస్థ శిశువు లింగ ఎంపిక చేసిన లేదా వారికి గర్భ స్రావం చేసిన యెడల చట్ట ప్రకారం శిక్షా అర్హులు అవుతారని హెచ్చరించారు. ప్రతి నెల సంబంధిత రిపోర్టులు కార్యాలయంకు పంపించాలి అని అన్నారు.

# ఈ హత్య పై వాళ్ళ ప్రమేయమేనా?

- చట్టం పత్రిక విచారణ కథనం
- రాజకీయంగా మార్చేస్తున్న పలువురు
- కానీ ఈ హత్యా కోణం లో ఆ ముగ్గురిపై అనుమానం
- నిజ నిర్ధరానాలు తేల్చనున్న పోలీస్ శాఖ
- నిందుతుల కోసం అలుపెరగని విచారణ చేస్తున్న పోలీసులు
- బట్ట బయలు చేస్తే తీవ్ర శిక్ష పడే అవకాశం
- ఓ ఇంగ్లిష్ పత్రికలో కావాలని ఆరోపణలు చేస్తున్న వ్యతిరేక వర్గాలు
- భర్త సెవం మీద రాజకీయం చేపిస్తున్న భార్య
- విచారణలో అనుమానీతులు



**చట్టం : జీలుగుమిల్లి:** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం తాటియాకులగూడెం లో ఇటీవలే జరిగిన గంధం బోసు మర్డర్ పై రోజు రోజు కీ పలు కొనాల్లో ఊహగానాలు వెలుగు లోకి వస్తున్నాయి. తాటియా కులగూడెం కీ చెందిన గంధం బోసు మర్డర్ ఏలూరు జిల్లా వ్యాప్తంగా సంచలనం గా మారింది. అయితే ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన గంధం బోసు వైసిపీ పార్టీలో కీలకం గా ఉన్న వ్యక్తిగా గ్రామస్తులు చెబుతున్నారు. దాడిలో చనిపోయిన గంధం బోస్ మర్డర్ మిస్టరీగా మారింది అంటే అపోహ లేదు. దాడి జరిగిన నాటి నుండి నేటి వరకు పోలీసులు పలు బృందాలుగా విచారణ సాగిస్తున్నారు. అయినప్పటికీ ఏ కోణంలో కూడా మర్డర్ మిస్టరీ నిర్ధారణ కాకపోవడంపై స్థానికులు అలాగే కుటుంబీకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మర్డర్ పై పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నప్పటికీ ఎవరు చేశారు అలాగే ఎవరు సహకరించారు అనే విషయాలు ఆలోచనకు కూడా తట్టకపోవడంపై గ్రామస్తులకు కూడా ఆలోచనలో పడి విచారణ అధిక రులపై పలు కోణాల్లో అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మహాత్మా గాంధీ ఉపాధి పథకంలో ఓ ఫీల్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ సస్పెండ్ అయిన ఘటన తెలిసిన విషయమే. అయినప్పటికీ దాడికి పాల్పడిన వ్యక్తి గంధం బోస్ గ్రామస్థాయిలో మంచి మార్కు సంపాదించినప్పటికీ నేడు గుర్తు తెలియని వ్యక్తుల దాడిలో మృతి చెందిన సంఘటన సెన్సేషనల్ గా మారింది. ఈ ఘటనపై పోలీసు అధికారులు సుమారు నాలుగు రోజుల నుంచి విచారణ చేస్తున్నారు కానీ నిందితుల విషయం బయట పెట్టకపోవడంతో గ్రామస్తులతో పాటు కుటుంబంలో కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**రాజకీయ వ్యక్తులు దాడి అయితే తేల్చేస్తారుగా?**

ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం జగదాంబ అమ్మవారి తిరణాల్ల విషయం పై ఆరోపణలు చేశారనే విషయం లో ఇటీవలే మృతి చెందిన గంధం బోస్ అలాగే ఆలయ చైర్మన్ చిర్రి వెంకటేశ్వరరావు ఫోన్ కాల్ సంభాషణ లో చేసిన పలు ఆరోపణలు ఆసక్తికరంగా మారినప్పటికీ ఆ సంభాషణ నిజంగా అబద్ధపూర్వకంగా మారిందని చెప్పుకోవచ్చు. ఆ కాల్ సంభాషణ ఆధారంగా తీసుకొని గంధం బోసుకు కు సంబంధించిన శత్రువులు ఆయన ఇంటి లోపలికి వచ్చి దాడి చేసి ఆ కాల్ సంభాషణ పై జరిగిన విషయం ఆదారం గా ఈ ఘటన విషయాలు తోసుబుచ్చు దామనే ఘటనకు పాల్పడి గంధం బోస్ ని అతికిరాతంగా దాడికి పాల్పడిన ఘటన వెలుగు చూసింది. అయితే ఈ దాడికి పాల్పడిన వ్యక్తులు రాజకీయంగా చేస్తే ఈ సమయానికి వారిని పట్టుకుని శిక్షించే అవకాశం ఉందనే తెలుస్తోంది. కానీ ఈ హత్యపై రాజకీయ కోణాలు లేవని కుటుంబీకుల నుంచి అలాగే మృతి చెందిన గంధం బోస్ స్నేహ వర్గాల గురించి తెలుస్తోంది.

**రాజకీయంగా మారుస్తున్న ఆ వ్యక్తులు**

పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే చిరు బాలరాజు పై పలు ఆరోపణలు గుప్పిస్తున్నప్పటికీ ఇటీవల జరిగిన ఓ హత్య కేసులో ఆయన హస్తము ఉందని చెబుతున్న పలు మీడియా వ్యవస్థలకు జరిగే నిజ నిర్ధారణలు చెంపపెట్టుగా మారుతుంది. ఓ ఫోన్ కాల్ రికార్డింగ్ ఆధారంగా పలు తప్పుడు పత్రికలు తప్పుడు కథనాలు ప్రచురించి ఆయనపై బురదజల్లే ప్రయత్నం అలాగే ఎమ్మెల్యే చెర్రీ బాలరాజును చెడు మార్గంలో పయనిస్తున్నారని చెప్పే ప్రయత్నం చేస్తున్న మీడియా సంస్థలకు పోలీసు విచారణ చేసి నిజాలను బయటపెట్టే సందర్భం వారికి చంపపెట్టే మార్గంగా. కావాలని ఈ హత్య కేసును తప్పుదోవ పట్టించి రాజకీయం చేసే విధంగా వారు చేసే ప్రయత్నాలు విఫల్యం అవుతాయని విషయం తెలుస్తోంది. దీనిపై ఎమ్మెల్యే చెర్రీ బాలరాజు పోలీస్ శాఖతో కచ్చితంగా సంబంధిత దోషులను కచ్చితంగా పట్టుకొని బయటపెట్టాలని కోరుతున్న డిమాండ్ మాత్రం చూపించకుండా ఆయనపై తప్పుడు ప్రచారాలు చేయడం ఏంటని నేటి జనులు ప్రశ్నిస్తున్నారు.

**సంచలనాత్మకంగా చట్టం పత్రిక విచారణ కథనం**

జిల్లాలోని జీలుగుమిల్లి మండలం తాటియాకులగూడెంలో జరిగిన వైఎస్ఆర్సిపి కార్యకర్త గంధం బోస్ విషయంలో పలు అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. దీనిపై సుమారు నాలుగు రోజుల నుంచి పోలీసులు విచారణ చేసినప్పటికీ విచారణలో అంతుచిక్కను నిజాలు బయటకు వస్తున్నాయి. గుర్తుతెలియని వ్యక్తుల దాడిలో గంధం బోసు చనిపోయిన విషయం తెలిసిందే. కానీ చనిపోయిన అనంతరం పోలీసులు ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకొని అనుమానితులను విచారిస్తున్నారు. దీనిలో భాగంగా విలేకరి అలాగే పలువురు నిందితులను కూడా అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఈ కేసులో సుమారు మూడు నుంచి నలుగురు వ్యక్తులకు శిక్ష పడే అవకాశం ఉందని తెలుస్తోంది. పోలీసులు కూడా ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకొని విచారించి, నిజనిద్దరాలను తేల్చి ప్రజల ముందు పెడతారని విషయాన్ని ప్రచారం చేస్తున్నారు.

## దాబాలను అకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పి



**చట్ట, బోథ్ :** దాబాలలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలు ధాబాలలో లభ్యమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా ఉండాలని దాబాలు సరైన పద్ధతిలో వ్యాపారం నిర్వహిస్తూ ఉండాలని తెలిపారు. చట్టాన్ని అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శనివారం రోజు నేరడిగొండ ప్రాంతంలోని ధాబాను సందర్శించి పరిశీలించారు, చట్ట వ్యతిరేకంగా దాబాల నిర్వహిస్తు, అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**చట్టం నవీపేట్ :** మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు నవీపేట్ మండల కేంద్రంలోని జామా మసీదులో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇఫ్తార్ విందును శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్ద గురువు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అలాగే సుదర్శన్ రెడ్డికి రానున్న రోజుల్లో మంచి పదవి పొందాలని నవీపేట్ మండల ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఉర్దూ అకాడమీ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణలో గంగ జమున తహాసీబ్లా అందరూ కలిసి కులమతాలకు అతీతంగా పండగల నిర్వహించడం జరుగుతుందని అందరూ కలిసికట్టుగా ఉంటూ ప్రతి ఒక్క పండుగను ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నవీపేట్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గ యూత్ వైస్ ప్రెసిడెంట్ అవేస్, మాజీ ఎంపీపీ రాజేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుడ్డా సంజీవరెడ్డి, వసంత్, గోపాల్, ప్రసన్నకుమార్, నవీన్ రాజ్ మరియు కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే మూసా, ఎస్కే జాబీర్, ముస్తాక్, షేరు, లక్ష్మణ్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీ




**చట్టం భీంగల్ :** నిజామాబాద్ జిల్లాభీంగల్ పట్టణ పరిధిలో గల స్థానిక పోలీస్ స్టేషన్ ను ఆర్మూర్ ACP వెంకటేశ్వర్ రెడ్డి, ఆధ్వర్యంలో శనివారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో గల రికార్డులను పరిశీలించారు.ప్రతి రోజూ పట్టణంలో వాహనాల తనిఖీ నిర్వహించాలని సూచించినట్లు ఎస్సై మహేశ్ తెలిపారు. అనంతరం, పదోతరగతి పరీక్షలు జరుగుతున్నందున పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించినట్లు ఎస్సై తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సీఐ, ఎస్ఐ, పోలీస్ సిబ్బంది లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు మంచి పేరు తేవాలి : కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



**చట్టం నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండలం ఒడ్డాట్పల్లి గ్రామానికి చెందిన దుడ్డు కీర్తన ను జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంత్ మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇంటర్నేషనల్ సాఫ్ట్ బాల్ క్రీడాలో మంచిగా ఆడాలని ఇండియాకు జిల్లాకు మంచి పేరు తేవాలని అన్నారు.

## నీటి ఎద్దడి నివారణ



**చట్టం ఎల్లారెడ్డి:** ఎల్లారెడ్డి మండలంలోని అడవి లింగాల గ్రామంలో నీటి ఎద్దడి నివారణకై చేతి పంపు నందు సింగల్ ఫేస్ మోటర్ బిగించి గ్రామ ప్రజలకు త్రాగునీటి సరఫరా పునరుద్ధరించడం జరుగుతుందని గ్రామపంచాయతీ కార్యదర్శి ఎం శంకరయ్య తెలిపారు. ఈ విషయమై గ్రామ ప్రజలు తమకు త్రాగునీటి ఇబ్బంది తీర్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం



**చట్టం ఎల్లారెడ్డి:** ఎల్లారెడ్డి మండలం సతెల్లి గ్రామానికి చెందిన కుమ్మరి రాములు మామ అయిన పోచంరల్ గ్రామానికి చెందిన కుమ్మరి గోపాల్ ( 54 ) గత కొన్ని రోజుల నుండి సతెల్లీ గ్రామంలో పొలం కౌలుకు చేస్తూ జీవిస్తున్నాడు. ఈ నెల తేదీ 17వ తారీఖు నాడు ప్రతిరోజు లాగే పొలం పనికి వెళ్లి రాత్రి వచ్చాడని, ఉదయం 18వ తేది నాడు నాలుగు గంటలకు లేచి బయటికి వెళ్లి తిరిగి ఇంటికి రాకపోయేసరికి గోపాల్ కోసం వెతకగా అతని ఆచూకీ ఎక్కడ దొరుకుపోవడంతో ఇట్టి విషయమై గోపాల్ అల్లుడైన రాములు ఫిర్యాదు మేరకు ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన హనుమాన్ మాల ధారులు

**చట్టం న్యూస్ మోస్రా / వర్ని :** నిజామాబాద్ జిల్ల బాన్సువాడ నియోజకవర్గ పరిదిలోని వర్ని మండల్ తగిలేపల్లి గ్రామంలో కులమత బేధాలు లేవనడానికి నిదర్శనంగా నిలిచింది. గ్రామంలోని ముస్లిం సోదరులకు రంజాన్ ఉపవాసాల సందర్భంగా శనివారం సాయంత్రం గ్రామానికి చెందిన హనుమాన్ మాల ధారులు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. కుల, మత బేధాలు లేకుండా కలిసి ఉండడాన్ని పలువురు తగిలేపల్లి గ్రామ ప్రజలను అభినందించారు.



## వీరుల బలిదానాలను దేశం మరచిపోదు





(మార్చి 23 భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ బలిదానం ఐనరోజు: షహీద్ దివస్) భగత్ సింగ్, సుఖ్‌దేవ్ థాపర్, శివ్‌రామ్ రాజ్‌గురులు బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని చేపట్టి చిన్న వయసులోనే ప్రాణత్యాగం చేసారు. ఈ ముగ్గురు వీరులు నాటి తరానికే కాదు, నేటి యువతకు కూడా ఆదర్శం. మార్చ్ 23న ఒకే రోజు దేశం కోసం ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లలో రాజ్ గురు చిన్నవాడు. ఆయన వయస్సు కేవలం 22 మాత్రమే. భగత్ సింగ్ 23ఏళ్ల వాడు కాగా సుఖ్ దేవ్ 24ఏళ్ల వయస్సు వాడు. తమ అసమాన పోరాటంతో ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయిన ముగ్గురు వీరులు, చిన్న వయసులోనే దేశం కోసం బలిదానం చేసిన రోజు. ఆ వీరులు ప్రాణత్యాగం చేసిన నాటి రోజునే వారి జ్ఞాపకార్థం షహీద్ దివస్‌గా ప్రకటించారు.

**సైమన్ గో బ్యాక్**

సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా దేశంలో సైమన్ గో బ్యాక్ ఉద్యమాన్ని స్వాతంత్ర్య ఉద్యమకారులు తెరలేపారు. అందులో భాగంగా లాహోర్‌లో లాలా లజపతి రాయ్ బ్రిటిష్ సాయుధ బలగాలను ఎదురొడ్డి నిలిచారు. సూపరింటెండెంట్‌గా సాండర్స్ లాఠీతో లాలా లజపతిరాయ్ పై విరుచుకుపడ్డాడు. తల పగలగొట్టాడు, ఛాతీపైనా గాయమంది. పంజాబ్ కేసరి నేల కొరిగాడు.

**పెల్లుబికిన ఆగ్రహం**

లాలాలజపతిరాయ్ మరణం భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురులలో ఆగ్రహాన్ని నింపింది. చెమర్చిన కళ్లతోనే సాండర్స్ అంతు చూశారు. కసితీరా కాల్చి చంపారు. ఆ హత్యకు కారణమైన వారిని ఉరితీయాలని బ్రిటిష్ ప్రభుత్వం నిర్ణయించింది. అనంతరం 1929లో అసెంబ్లీపై బాంబులు విసిరారు. ఆ సంఘటనలో ఎవరూ గాయపడలేదు. అనంతరం ముగ్గురు లొంగిపోయారు. దేశం నుంచి బహిష్కరణకు గురయ్యారు. అనంతరం వారిపై బ్రిటిష్ ప్రభుత్వం సాండర్స్ హత్యా నేరం మోపింది. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌లు నేరాన్ని ఒప్పుకున్నారు. కోర్టులో బ్రిటిష్ వ్యతిరేక నినాదాలు చేశారు.

**కోర్టు వారికి ఉరిశిక్ష విధించింది.**

వందలాది భగత్ సింగ్ లు పుట్టుకొస్తారు ఉరి కంబాన్ని ఎక్కే కొద్ది రోజుల ముందు భగత్ సింగ్ తన మాతృమూర్తితో ఇలా అన్నారు. 'నేను చనిపోతే దేశానికి అదో ఉత్పాతంగా మిగిలిపోతుంది. నేను నవ్వుతూ మృత్యువుని అల్లుకుంటే భారతదేశంలో వున్న మాతృమూర్తులు అందరూ తమ బిడ్డలు భగత్ సింగ్‌లా కావాలని కోరుకుంటారు. బలీయమైన స్వాతంత్ర్య కాంక్ష వున్న సమరయోధులు అసంఖ్యాకంగా ఉద్భవిస్తారు. అప్పుడే విప్లవ యోధులు సాగిస్తున్న పోరాటాన్ని నిలువరించడం దుష్ట శక్తులకు సాధ్యం కాదు అని చెప్పారు.

**చిన్న వయసులోనే బలిదానం**


తమ అసమాన పోరాటంతో ప్రజల మనసులో చిరస్థాయిగా నిలిచిపోయిన ఈ ముగ్గురు వీరులు, చిన్న వయసులోనే దేశం కోసం బలిదానం చేసిన రోజు. ఈ వీరులు ప్రాణత్యాగం చేసిన నాటి రోజునే వారి జ్ఞాపకార్థం షహీదీ దివాస్‌గా ప్రకటించారు. బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని చేపట్టి చిన్న వయసులోనే ప్రాణత్యాగం చేసిన ఈ ముగ్గురు వీరులు నాటి తరానికే కాదు, నేటి యువతకు కూడా ఆదర్శం. ఉరి కంబం ఎక్కడానికి ముందు కూడా తమ ముఖంలో చిరునవ్వు చెరిగిపోనివ్వని ఈ యోధులు, చావును కూడా ఎంతో సంతోషంగా స్వీకరించారు. 1931 మార్చి 23 న ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉన్న పంజాబ్ హుస్సైన్‌వాలా ప్రావిన్స్ జైల్లో ఈ వీరులను ఉరికి బలిచ్చారు.

**దేశ హితం కోసం పునరంకితం కావాలి**

అలుపెరగని పోరాటం చేసిన మహనీయులు సుఖ్ దేవ్, రాజ్ గురు, భగత్ సింగ్ లు అమరులయిన ఈ రోజు, వారి బలిదానాలను స్మరించుకుంటూ, వారి పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని, వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం పునరంకితం కావాలి. ఇదే మనం వారికి అర్పించే ఘన నివాళి.

**కామిడి సతీష్ రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా...తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు. 9848445134**

## ఎప్ సెట్ టెస్ట్ సెంటర్లు బ్లాక్.. ఒక్క హైదరాబాద్ మినహా ఎక్కడా సెంటర్లు కేటాయించలేని పరిస్థితి



**చట్టం హైదరాబాద్:** మీరు ఎప్‌సెట్‌కు కొత్తగా దరఖాస్తు చేస్తున్నారా..? రాష్ట్రంలో ఎక్కడివారైనా హైదరాబాద్‌కు పరుగెత్తాల్సిందే. ఆపసోపాలు పడుకుంటూ హైదరాబాద్‌లో పరీక్ష రాయాల్సిందే. ఎప్‌సెట్‌లోని 12 టెస్ట్ జోన్లను జేఎన్టీయూ అధికారులు బ్లాక్ చేశారు. ఈ 12 టెస్ట్ జోన్లల్లో సెంటర్ల సామర్థ్యం మేరకు దరఖాస్తులొచ్చాయి. దీంతో కొత్తగా దరఖాస్తు చేసే వారికి ఆయా టెస్ట్‌జోన్లల్లో సెంటర్లు కేటాయించలేని పరిస్థితి నెలకొన్నది. ఎప్‌సెట్‌కు కొత్తగా ఎవరు దరఖాస్తు చేసినా హైదరాబాద్‌లోనే సెంటర్లను కేటాయిస్తారు. రాష్ట్రంలో ఇంజినీరింగ్, ఫార్మసీ, నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీజీ ఎప్‌సెట్‌లో సెంటర్ల కేటాయింపు సమస్యగా మారింది. జిల్లాల నుంచి భారీగా దరఖాస్తులు రావడంతో ఎప్‌సెట్ పరీక్షలు నిర్వహించే సెంటర్లు హౌజ్‌ఫుల్ అయ్యాయి. దీంతో శనివారం వరకు రాష్ట్రంలోని 12 టెస్ట్ జోన్లను జేఎన్టీయూ అధికారులు బ్లాక్ చేశారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసే వారికి ఈ టెస్ట్ జోన్లు అందుబాటులో లేకుండా చేశారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించిన మున్సిపల్ కమిషనర్




**చట్టం రామగుండం:** గోదావరిఖని పట్టణంలో భారతరత్న రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను తొలగించకుండా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడుతానని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీ నారాయణ హామీ ఇచ్చారు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో, శనివారం ఎన్టిపిసి జ్యోతిభవన్ లో కలిసి రామగుండం అసెంబ్లీ నియోజకవర్గంలో అంబేద్కర్ విగ్రహాలు, దళిత వర్గాల పట్ల ప్రభుత్వ అధికారుల వ్యవహరిస్తున్న కుల వివక్ష కుట్రపూరిత విషయాలపై ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ దృష్టికి తీసుకువెళ్లారు 25 సంవత్సరాల క్రితం, గోదావరిఖని, కూరగాయల మార్కెట్ సమీపాన ఏర్పాటు చేసిన తొలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, విగ్రహాన్ని తొలగించిన మున్సిపల్ కమిషనర్ అధికారులపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు, ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు మాట్లాడారు, రామగుండం అసెంబ్లీ నియోజకవర్గంలో అంబేద్కర్ విగ్రహాల కూల్చివేతలు తొలగింపు విషయంలో జిల్లా కలెక్టర్ కొయ శ్రీహర్ష, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ తో మాట్లాడి విగ్రహాలు తొలగించకుండా చూస్తానని,హామీ ఇచ్చారు, కమిషన్ సభ్యుని కలిసిన వారిలో, ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి, లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ తదితరులు ఉన్నారు.

## డా. చిటికెనకు ఉగాది పురస్కారం



**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** విశ్వావసు నామ సంవత్సర ఉగాది పురస్కార ఆహ్వానాన్ని డాక్టర్ చిటికెన కిరణ్ కుమార్ అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ సాహితీవేత్త, ఐ.బి.ఆర్.ఎఫ్ సభ్యులు డాక్టర్ చిటికెన కిరణ్ కుమార్ కు విశ్వావసు నామ సంవత్సర ఉగాది పురస్కారాన్ని ఈ నెల 23వ తేది ఆదివారం రోజున భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ మహబూబ్ నగర్ జిల్లా సంఘ భవనంలో జరుపబోయే కార్యక్రమం నందు ప్రధానం చేయనున్నారు. తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ పాలమూరు, ప్రమీల శక్తిపీఠం హైదరాబాద్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఉగాది, అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కారాలను వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వారికి ప్రధానం చేయనున్నట్లు సంస్థ తె. మ. సా. సా. సం అధ్యక్షురాలు రావూరి వనజ తెలిపారు. సభాధ్యక్షులుగా ప్రముఖ కవయిత్రి, అవధాని చుక్కయపల్లి శ్రీదేవి, ముఖ్య అతిథులుగా ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య మసన చెన్నప్ప, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డా. నామోజు బాలాచారి, ప్రముఖుల చేతుల మీదుగా పురస్కారాలను ప్రధానం చేస్తారు. సభా సమన్వయంగా సంస్థ అధ్యక్ష, కార్య నిర్వాహకవర్గం రావూరి వనజ, జి.శాంతా రెడ్డి, మేకల అనురాధ, మంత సక్కుబాయిలు వ్యవహరించనున్నారు.

## నేడు ఉరుములతో కూడిన వర్షం.. ఏడు జిల్లాలకు ఆరెంజ్, 22 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ



**చట్టం హైదరాబాద్ :** రాష్ట్రంలో ఆదివారం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్‌భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాల్లో అక్కడక్కడ వడగండ్ల వాన కురిసే అవకాశం ఉన్నట్టు తెలిపింది. గంటకు 40 నుంచి 50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నదని పేర్కొంది. ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, ములుగు, భద్రాద్రికొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్‌మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబగద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షం కురిసే అవకాశం ఉన్నట్టు తెలిపింది. ఏడు జిల్లాలకు ఆరెంజ్, 22 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

**ట్రాన్స్‌ఫార్మర్‌ను మీరే రిపేర్ చేసుకోండి!**

షాబాద్, మార్చి 22: 'ట్రాన్స్‌ఫార్మర్‌ను మీరే రిపేర్ చేసుకోండి.. మేము వచ్చి చేయాలంటే కుదరదు' అంటూ విద్యుత్తు అధికారులు సూచిస్తున్నారని రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం ముద్దెంగూడ రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. నెల రోజుల నుంచి ట్రాన్స్‌ఫార్మర్‌లో ఆయిల్ తక్కువ ఉన్నదని, కొత్త ఆయిల్ తెచ్చి పోయాలని చెప్తే ఎవరూ పట్టించుకోవడం లేదంటున్నారు. ఆయిల్ పోయకపోవడంతో లోవోల్టేజీ కారణంగా మోటర్లు నడవడం లేదని, ఇదే విషయమై అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడం లేదని చెప్తున్నారు

PRINTED, PUBLISHED AND OWNED BY SIRIGADA PRASAD AND PRINTED AT INDUR OFFSET PRINTERS, OPPOSITE CHEER HANUMAN TEMPLE, WEEKLY BAZAR, NIZAMABAD DISTRICT,TELANGANA 503001., AND PUBLISHED AT: H.NO. 3-3-486/2, GAYATHRINAGAR, VARNI ROAD, NIZAMABAD DISTRICT, TELANGANA - 503001.,EDITOR: SIRIGADA PRASAD. RNI.NO. TELTEL/2010/32350. CELL ;9948884497. PRASADSIRIGADA27@GMAIL.COM